f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
21-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 196
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : తదియ తె.06.58 వరకు, నక్షత్రం: మఖ, మ : 01.58 వరకు, వర్జ్యం: సా.10.58-12.46 వరకు, దుర్ముహూర్తం: మ.12.48-01.39 వరకు, రాహుకాలం: ఉ.10.45-12.22 వరకు



మణిపూర్ అంశంపై

## దద్దరిల్లిన పార్లమెంటు..

ఉభయ సభలు నేటికి వాయిదా

## దోషులను వదిలిపెట్టం

మణిపూర్‌లో మహిళల నగ్న ఊరేగింపు

అత్యాచారం చేసి హత్య

ఆలస్యంగా వెలుగు చూసిన వీడియో

ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు

మండిపడ్డ ప్రధాని మోడీ, సిజెఐ చంద్రచూడ్

స్వీయ విచారణకు ఆదేశించిన సుప్రీంకోర్టు

నిందితుడిని అరెస్ట్ చేశాం : సీఎం బిరేన్ సింగ్

మణిపూర్‌పైనే ప్రధానంగా చర్చించాలన్న విపక్షం

వివరాలు.. 7లో



### ఇది దేశానికే సిగ్గుచేటు

మహిళల భద్రత విషయంలో రాజీపడబోం : ప్రధాని మోదీ

# సై అంటే సై

## జగన్ నేను రెడీ..

### అరెస్టు చేసుకోండి.. చిత్రహింసలు పెట్టుకోండి

జగన్.. ఎన్ని విచారణలైనా చేస్కో

నేను ప్రశ్నిస్తూనే ఉంటా!

జైలుకెళ్లడానికైనా... దెబ్బలు తినడానికైనా సిద్ధం

తప్పు జరిగితే కచ్చితంగా ఎత్తి చూపుతాం

కేసులకు భయపడేది లేదు : పవన్ కళ్యాణ్

వలంటీర్ల వ్యవస్థ అరచాకాలను వదిలేదీ లేదు

డేటా చౌర్యంపై కేంద్రానికి నివేదిస్తా

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్



**అమరావతి, జూలై 20 (మనం న్యూస్):** తనను అరెస్ట్ చేసుకోవచ్చని.. చిత్రవధ చేసుకోవచ్చని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఏపీ ప్రభుత్వానికి సవాల్ చేశారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల భవిష్యత్ ప్రమాదంలో పడిందని మరోమారు హెచ్చరించారు. వైసీపీకి రాజీనామా చేసిన పంచకర్ల రమేష్ జనసేన పార్టీలో చేరిన సందర్భంగా మంగళగిరి పార్టీ ఆఫీసులో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వాలంటీర్లపై తాను చేసిన వ్యాఖ్యల విషయంలో కేసులు పెట్టారు.. పవన్‌ను విచారించాలని జీవో ఇచ్చారని.. అరెస్ట్ చేసే అవకాశం ఉందని జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. ఇలాంటి కేసులకు భయపడితే తాను పార్టీ ఎందుకు పెడతానని ప్రకటించారు. తనను ప్రాసిక్యూషన్ చేయాలని ప్రభుత్వం జీవో ఇచ్చిందని.. చేసుకోవచ్చని స్పష్టం చేశారు. జగన్ సై అంటే తాను సై అన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై పవన్ కళ్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్‌పై కేసులు పెట్టి ప్రాసిక్యూషన్ చేసేందుకు జగన్ సర్కార్ అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. మీరు చేసే ప్రాసిక్యూషన్లకు నేను భయపడను. అరెస్ట్‌కు రెడీ.. పవన్ కళ్యాణ్. ఈ ఒక్క సంఘటనే నీ ప్రభుత్వం పతనానికి రంగం సిద్ధమైంది. దెబ్బలు

..మిగతా 2లో

## కలిసికట్టుగా పని చేయాలి



ప్రజలు.. కార్యకర్తల భవిష్యత్‌కు గ్యారెంటీ

వచ్చే ఎన్నికలపై సన్నద్ధతపై చర్చ

పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ

**అమరావతి, జూలై 20 (మనం న్యూస్):** ప్రజలతోపాటు కార్యకర్తలు, నేతల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉండేలా టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త కార్యాచరణ ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో ఆయన నివాసంలో దాదాపు 3గంటల పాటు సమావేశమై వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో అనుకూలంగా మార్చుకునే విధానాన్ని చంద్రబాబు నేతలకు వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌ఛార్జ్ వరకూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునేలా రూపొందించిన కార్యాచరణను నేతల ముందు ఆవిష్కరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌ఛార్జ్ వరకు ప్రతి ఒక్కరి పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే పక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గటుగా నేతలకు కమిటీలు యాక్షన్ ప్లాన్

..మిగతా 2లో




### నెట్‌ఫిక్స్ సబ్‌స్క్రైబర్లకు షాక్

పాస్‌వర్డ్ షేరింగ్ ఆప్షన్ ఎత్తివేత

త్రైమాసికంలో 238 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు, 1.5 బిలియన్ డాలర్ల లాభాలు వచ్చినట్లు ఈ సంస్థ ప్రకటించింది

వివరాలు.. 2లో



### చంద్రయాన్-3.. నాలుగో కక్ష్య పెంపు విజయవంతం

చంద్రయాన్-3కి సంబంధించిన అయిదో, చివరి కక్ష్యను పెంచేందుకు జులై 25న మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య చేపడతామని ఇస్రో వెల్లడి

వివరాలు.. 2లో

### మంచిమాట

అంధకారంలో ఉన్న ప్రపంచానికి వెలుతురు ఇవ్వాలంటే మనం దీపంగా మారాలి. లేదా ఆ కాంతిని ప్రతిబింబించ గలిగే అద్దంగా అయినా మారాలి.

శుభోదయం

# ప్రపంచంతో పోటీ పడగలం



పాఠశాల విద్య, ఉన్నత విద్యపై దృష్టి పెట్టాం

రిస్క్ మేనేజ్మెంట్, అసెట్ మేనేజ్మెంట్, రియల్ ఎస్టేట్ మేనేజ్మెంట్, ఫైనాన్స్ వంటి అంశాలను కరిక్యులమ్‌లో భాగం చేయాలి

మా ప్రభుత్వం మానవ వనరులపై పెట్టుబడి పెడుతుంది

విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం

ఐబీతో కలిసి కొత్త సిలబస్‌ను రూపొందించబోతున్నాం..

అది దేశానికే బెంచ్ మార్క్ కాబోతోంది

ఫ్యూచర్ టెక్నాలజీ స్కిల్స్‌పై సీఎం జగన్ సమీక్ష..

**అమరావతి, జూలై 20 (మనం న్యూస్):** ఫ్యూచర్ టెక్నాలజీ స్కిల్స్‌పై హైపవర్ వర్కింగ్ గ్రూపుతో సమీక్ష సమావేశం నిర్వహించారు సీఎం వైఎస్ జగన్.. విద్యాశాఖ అధికారులు, మైక్రోసాఫ్ట్, ఇంటెల్, నాస్కామ్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, డేటావివ్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. విద్యారంగంలో కీలక మార్పులపై సమాలోచనలు, కార్యాచరణకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులకు ఫ్యూచర్ టెక్నాలజీపై నైపుణ్యాభివృద్ధి

..మిగతా 2లో

# రైతులపై జగన్ కుట్ర

రైతులను గాలికొదిలేసిన ప్రభుత్వం

కాలువల మరమ్మత్తులకు చందాలు వేసుకునే పరిస్థితి

చంద్రబాబుకు పేరొస్తుందని పట్టిసీమ మోటార్లు ఆన్ చేయట్లేదు

పట్టిసీమ నుంచి వెంటనే కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయాల

జగన్ సర్కారుపై టీడీపీ నేత కన్నా ఫైర్



**గుంటూరు, జూలై 20 (మనం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 20వ తేది వచ్చినా కనీసం కాలువలు మరమ్మతులు చేయలేదని.. రైతులు చాలా చోట్ల చందాలు వేసుకుని కాలువలు రిపేర్ చేసుకుంటున్నారన్నారు. గోదావరి వరదలకు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి లక్ష క్యూసెక్కులు వదిలేస్తున్నారన్నారు. కానీ పట్టిసీమ నుంచి నీళ్లు తెచ్చి ప్రకాశం బ్యారేజీకి ఇవ్వటం లేదని కన్నా

..మిగతా 2లో



## పవన్ మాటలకు.. చేతలకు పోలికేది?

కమ్యూనిస్ట్ భావజాలం నుంచి బిజెపి చెంతకు

మణిపూర్ తగులబడుతుంటే ఇదేనా మోడీ తీరు

మీడియా సమావేశంలో మండిపడ్డ నారాయణ

2

## పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు మళ్లింపు

జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ, జూలై 20 (మనం న్యూస్):** ప్రస్తుతం పోలవరం స్పిల్ వే నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరద వెళ్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఇది 8 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. పట్టిసీమ ద్వారా మళ్లీ కృష్ణా డెల్టాకు నీరు అందించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. నాలుగేళ్ల తర్వాత పట్టిసీమ ద్వారా నీరు ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చిందన్నారు. పులిచింతలలో నీటిని భవిష్యత్ అవసరాల కోసం నిల్వ ఉంచనున్నట్లు చెప్పారు. నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా 5 టీఎంసీల నీరు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. డయాఫ్రం వాల్ కొన్ని చోట్ల దెబ్బతిందని.. అయితే, కొత్తది నిర్మించాలా లేక పాత దానికే మరమ్మతులు చేయాలా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర జల సంఘానికి నివేదిక ఇవ్వలేదని మంత్రి అంబటి తెలిపారు.



## పవన్ కల్యాణ్‌పై ఫిర్యాదుకు రంగం సిద్ధం

వలంటీర్ల పవన్ వ్యాఖ్యలు

సీరియస్‌గా తీసుకున్న జగన్ సర్కార్

హైకోర్టులో కేసు వేయాలని నిర్ణయం

**అమరావతి, జూలై 20 (మనం న్యూస్):** వాలంటీర్ల పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను జగన్ సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. పవన్ వ్యాఖ్యలు మహిళలను కించ పరిచే విధంగా ఉన్నాయంటూ ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్‌లో పిటీషన్ వేయాలని నిర్ణయించింది. వాలంటీర్లను కించ పరచే విధంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యవహరించారని ప్రభుత్వం హై కోర్టు మెట్లు ఎక్కనుంది. మహిళల అక్రమ రవాణాకు వాలంటీర్లు పాల్పడుతున్నారని, ప్రజల డేటాను ఇతర సంస్థలకు అప్పగిస్తున్నారంటూ ఇటీవల పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా రెండురోజుల పాటు తమ నిరసనలు వ్యక్తం చేశారు. అయితే దీనిపై మరింత లోతుగా స్టడీ చేసిన ప్రభుత్వం న్యాయపరంగా ముందుకు వెళ్ళాలని

..మిగతా 2లో

2



## గోదావరికి పెరుగుతున్న వరద ప్రవాహం

పాపికొండల విహారాయాత్రను రద్దు

బూరుగులంక రేవులో కొట్టుకుపోయిన రహదారి

విపత్తుల నిర్వహణ సంస్థలో స్టేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు

తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడి

## నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రైబర్లకు షాక్

న్యూఢిల్లీ, జూలై 20 (మనం న్యూస్): నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రైబర్లకు ఓటిటి ప్లాఫామ్ షాక్ ఇచ్చింది. పాస్‌వర్డ్ షేరింగ్ ఆప్షన్‌ను ఇండియాలో రద్దు చేస్తున్నట్లు నెట్‌ప్లిక్స్ గురువారం ప్రకటించింది. సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నవారు అకౌంట్‌ను తమ కుటుంబం కోసం మాత్రమే వినియోగించుకునే విధంగా నియంత్రణ చేస్తున్నట్టు తెలిపింది. తమ కుటుంబ సభ్యులు కానివారికి పాస్‌వర్డ్‌ను షేర్ చేయడాన్ని నిరోధించడం ద్వారా ఆదాయాన్ని పెంచు కోవాలని కంపెనీ యోచిస్తోంది. ఈ దిశగా ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. నెట్‌ప్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నవారు తమ కుటుంబ సభ్యులు ఎక్కడున్నా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చునని ఈ స్ట్రీమింగ్ దిగ్గజం గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వ్యక్తి కుటుంబానికి చెందినవారు ఇల్లు, ప్రయాణం, ఇతర ప్రాంతాల సందర్శనలో ఉన్నపుడు నెట్‌ప్లిక్స్‌ను వాడుకోవచ్చునని తెలిపింది. ట్రాన్స్‌ఫర్ ప్రొఫైల్, మేనేజ్ యాక్సెస్ అండ్ డివైసెస్ వంటి కొత్త ఫీచర్లను కూడా ఉపయోగించుకోవచ్చునని తెలిపింది. ఇండియాలోని నెట్‌ప్లిక్స్ సబ్‌స్క్రైబర్లు తమ కుటుంబ సభ్యులు కానివారికి పాస్‌వర్డ్ షేరింగ్ చేస్తున్నారని, అటువంటివారికి ఈమెయిల్స్ పంపిస్తున్నామని తెలిపింది. తమ సభ్యులకు అనేక ఎంటర్‌టైన్‌మెంట్ ఛాయిస్‌లు ఉన్నట్లు గుర్తించామని, అందుకే కొత్త కొత్త ఫిలింస్, టీవీ షోల కోసం భారీగా పెట్టుబడులను కొనసాగించాలని నిర్ణయించామని తెలిపింది. సబ్‌స్క్రైబర్లు తమ ఆసక్తి, కోరిక, భాషల ఆధారంగా తమకు నచ్చిన వినోద కార్యక్రమాలను ఎంపిక చేసుకుని, ఆస్వాదించవచ్చునని తెలిపింది. నెట్‌ప్లిక్స్‌లో సంతృప్తి కలిగించే అంశాలు నిరంతరం ఉంటాయని పేర్కొంది. పాస్‌వర్డ్ షేరింగ్‌ను రద్దు చేసే ప్రక్రియను నెట్‌ప్లిక్స్ మే నెల నుంచి ప్రారంభించింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, సింగపూర్, బ్రెజిల్ సహా సుమారు 100 దేశాల్లో ఈ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొత్తగా దాదాపు 60 లక్షల మంది సబ్‌స్క్రైబర్లుగా చేరారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో 238 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు, 1.5 బిలియన్ డాలర్లు లాభాలు వచ్చినట్లు ఈ సంస్థ ప్రకటించింది.

## రైతులపై జగన్ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. చంద్రబాబుకు పేరు వస్తుందని పట్టిసీమ మోటార్లు ఆన్ చేయటం లేదని కన్నా అన్నారు. జగన్ రెడ్డి సైకో అని నేను తొలి నుంచి చెబుతాన్నానన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకూ రైతులకు ఇబ్బంది ఉండరాదని చంద్రబాబు పట్టిసీమ కట్టించారని కన్నా తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు. పట్టిసీమ నుంచి వెంటనే కృష్ణా డెల్టాకు నీరు విడుదల చేయాలన్నారు. కాలువలు మరమ్మతులు ఇప్పటి వరకూ చేయకపోవడం గతంలో ఎప్పుడూ లేదని కన్నా అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేద్దామనే ఆలోచనే లేదన్నారు. టీడీపీ కార్యకర్తలపై దాడులు చేసి మళ్లీ వారిపైనే కేసులు పెడుతున్నారన్నారు. డీజీపీ సహా పోలీసు ఉన్నతాధికారులు ఇంతలా దిగజారిన పరిస్థితి ఎప్పుడూ లేదన్నారు. పోలీసులు ప్రజాస్వామిక విలువలు కాపాడే ప్రయత్నం చేయాలని కన్నా పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్‌పై ఫిర్యాదుకు రంగం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించింది. వాలంటీర్ల పనితీరును ఉద్దేశించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వారాహి యాత్రలో భాగంగా పవన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. దీంతో పవన్ కామెంట్స్‌ను మిగిలిన ప్రతిపక్ష పార్టీలు అనుసరించి విమర్శలకు దిగాయి. అయితే దీని పై అధికార పక్షంతో పాటుగా వాలంటీర్లు అంతా మూకుమ్మడిగా తమ నిరసన వ్యక్తం చేశారు. వాలంటీర్లు సేవా భావంతో పని చేస్తుంటే, పవన్ వారిని అవమానించే విధంగా మాట్లాడటంపై వాలంటీర్ల అంతా మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే వాలంటీర్లు చేసిన ఆందోళన వెనుక ప్రభుత్వం ఉందని, వారితో ప్రభుత్వమే నిరసనలు తెలిపే విధంగా ప్రేరేపించిందంటూ పవన్ కౌంటర్ ఇచ్చారు.. అంతటితో ఆగకుండా పవన్ మరింత సమాచారంతో వాలంటీర్లు, మహిళల మిస్సింగ్‌లకు చెందని డేటాలను కూడా బయట పెట్టారు. మహిళల అక్రమ రవాణా ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుందని, అందులో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని జనసేన అధినేత పవన్ వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన సమాచారం తనకు కేంద్ర నిఘా వర్గాల నుండి వచ్చిందని కూడ పవన్ స్పష్టం చేశారు. పవన్ వ్యాఖ్యలపై మహిళా కమీషన్ కూడ అభ్యంతరం తెలిపింది. పవన్‌కు మహిళా కమీషన్ నోటీసులు కూడ ఇచ్చింది. మహిళల మనోభావాలు దెబ్బతీసే విధంగా పవన్ మాట్లాడారంటూ మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అభ్యంతరం తెలిపారు. వపన్‌కు కేంద్ర నిఘా వర్గాల నుండి సమాచారం ఇచ్చింది ఎవరో చెప్పాలని కూడ ఆమె ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించాలని భావిస్తోంది. కేవలం సంచలనం కోసమే పవన్ కామెంట్స్ చేశారని, అందులో వాస్తవాలు లేవని ప్రభుత్వం భావిస్తోంది. ఇష్టాను సారంగా ప్రభుత్వంపై బురద జల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టే విషయంలో రాజీ పడేది లేదనే సంకేతాలు పంపేందుకే ప్రభుత్వం న్యాయ పరంగా ముందుకు వెళ్ళాలని భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.

## చంద్రయాన్-3.. నాలుగో కక్ష్య పెంపు విజయవంతం

బెంగళూరు, జూలై 20 : చంద్రుడిపై పరిశోధనలకుగానూ ప్రయోగించిన 'చంద్రయాన్-3' వ్యోమనౌక.. లక్ష్యం దిశగా సాగిపోతోంది. ఇప్పటివరకు మూడో కక్ష్యలో భూమిచుట్టూ చక్కర్లు కొట్టిన ఈ వ్యామనౌకకు సంబంధించిన నాలుగో కక్ష్య పెంపును అంతరిక్ష పరిశోధన సంస్థ గురువారం విజయవంతంగా నిర్వహించింది. బెంగళూరులోని 'ఇస్ట్రాక్' కేంద్రం నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టింది. చంద్రయాన్-3కి సంబంధించిన అయిదో, చివరి కక్ష్యను పెంచేందుకు జులై 25న మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య చేపడతామని ప్రకటించింది. 'నేడు అంతర్జాతీయ చంద్ర దినోత్సవం. ఈ సందర్భంగా చంద్రయాన్-3ని జాబిల్లికి మరింత చేరువ చేస్తూ.. భారత్ ఈ వేడుక చేసుకుంటోంది' అని ట్విటర్ వేదికగా ఇస్రో పేర్కొంది. జులై 14న ఈ వ్యోమనౌకను ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇప్పటివరకు దశలవారీగా నాలుగుసార్లు పెంచి.. చంద్రయాన్-3 జాబిల్లికి చేరువచేస్తున్నారు. అయిదో కక్ష్య పూర్తయిన అనంతరం ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి వెళ్తుంది. అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెడుతుంది.

## సై అంటే సై

(మొదటిపేజీ తరువాయి)

తినడానికి, చిత్రహింసలకు కూడా సిద్ధంగా ఉన్నా. అరెస్టులకు కూడా సిద్ధంగా ఉన్నా... జగన్ నేను రెడీ' అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ఎదుర్కొని నిలబడేందుకే నేను జనసేన స్థాపించా. ఏపీ అభివృద్ధికి నా కమిట్మెంట్. కోర్టులు కూడా జగన్ వేసే వేషాలు చూస్తూ ఉన్నాయి. మీ ఇష్టం వచ్చినట్లు నోటీసు ఇస్తే భయపడను. వాలంటీర్లు వ్యవస్థ విషయంలో నేను వాస్తవ పరిస్థితి చెప్పాను. కొంత మంది వైసీపీ నాయకులు చేసే అరాచకాలు వివరించాను. డిగ్రీ చదివిన వారికి రూ.164 ఇస్తున్నారు. వాలంటీర్లు పేరుతో యువత జీవితం నాశనం చేస్తున్నారు. ఒక మనిషి డేటా మొత్తం సేకరించి వాలంటీర్ల ద్వారా తెప్పించుకుంటున్నారు. రెడ్ క్రాస్ వాలంటీర్ల వ్యవస్థ స్విట్జర్లాండ్‌లో ప్రారంభం అయ్యింది. సేవ చేసే వారిని వాలంటీర్లు అంటాం. కానీ నెలకు ఐదు వేలు ఇస్తున్నప్పుడు వారిని వాలంటీర్లకు పరిగణించరు. రెడ్ క్రాస్ వాలంటీర్లకు ఛైర్మన్ గవర్నర్. జగన్ ప్రభుత్వం పెట్టిన వాలంటీర్లు వ్యవస్థ ద్వారా కలెక్టు చేసే డేటా ఎక్కడికి వెళ్తుంది. ప్రభుత్వం కుట్రలకు వాలంటీర్లు బలి అవ్వాలా అని పవన్ ప్రశ్నించారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉంటే అధికారులు జైలుకు వెళ్లారు. ఇప్పుడు జగన్ చెప్పినవిధంగా చేస్తే వాలంటీర్లు భవిష్యత్తు నాశనం అవుతుంది. నేను కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడాను. డేటా చౌర్యం చాలా పెద్ద నేరం.. శిక్ష కూడా ఉంటుంది. 23 అంశాలతో ఉన్న డేటా ఎక్కడకి వెళుతుంది. అనధికారికంగా పర్సనల్ వివరాలు లాగుతున్నారు. పది రూపాయలు చేసినా, వెయ్యి రూపాయల చేసినా దొంగతనమే. హైదరాబాద్‌లో మూడు కంపెనీలకు ఈ డేటా వెళుతుంది. ఈ కంపెనీలు ఎవరివో బహిర్గతం చేయాలి. వీటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. నన్ను ప్రాసిక్యూషన్ చేయాలని కేసు వేశావ్. నీ మైనింగ్, ఇసుక, మద్యం అక్రమాలు బయటకి తీస్తాం. వైసీపీ నాయకులు అందరూ నేను చెప్పేది జాగ్రత్తగా వినండి. డేటా చౌర్యం చేసి ప్రైవేటు సంస్థలకు ఇచ్చారు. ప్రభుత్వాల వద్ద ఉండాల్సిన డేటాను ఎలా బయటకి ఇచ్చారు. ఏ జీఓ ప్రకారం అనుమతి ఇచ్చారు. ఏపీ రాష్ట్రం కోసం పవన్ కళ్యాణ్ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి వచ్చాడు. మీ సీఐ మా నాయకుడిని కొట్టారు. మానవహక్కుల ఉల్లంఘన కాదా. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంది. ఈ అంశాలనే ఎస్పీకి నేను వివరించాను. ఒక వాలంటీర్ ఎనిమిదేళ్ల బిడ్డను రేప్ చేస్తే బాధ్యత ఎవరిది. సీఎం, హోంమంత్రి, డీజీపీ ఎవరిని బాధ్యులను చేయాలి. సీఎంకు, ఆయన సలహాదారడికి చెబుతున్నా. ప్రజల డేటాను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం అంటే మీరంతా దోషులే.' అని పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వాలంటీర్లకు అధిపతి ఎవరని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. వాలంటీర్లు సేకరిస్తున్న డాట్ మెత్తం ప్రైవేటు సంస్థ అయిన ఎఫ్.వో.ఏకు వెళ్తుందని.. ఏ జీవో కింద దీన్నిప్రైవేటుపరం చేశారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

నేను మాట అన్నానంటే.. అన్నింటికీ సిద్ధపడే అంటానని స్పష్టం చేశారు. వాలంటీర్లు సేకరించే సమాచారం అంతా డేటా ప్రొటెక్షన్ కిందకు వస్తుందన్నారు. అలాంటి డేటా నానక్ రామ్ గూడలోని ఎఫ్‌వోఏ సంస్థకు వెళ్తోందన్నారు. తాను కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడానని.. తప్పు చేసిన వాళ్లు శిక్షకు గురవక తప్పదన్నారు. వాలంటీర్లు ఓ ఎనిమిదేళ్ల పాపను రేప్ చేస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలని ప్రశ్నించారు. ఓ వాలంటర్ తన ఇల్లు రోడ్ వైడెనింగ్‌లో అన్యాయంగా కూల్చేశారని.. తనను కలిసిందని.. తర్వాత నెలకే ఆమె అన్నయ్య అనుమానాస్పదంగా చనిపోయారన్నారు. ఈ కారణంగానే జనవాణిని ప్రారంభించామని పవన్ కల్యాణ్ తెలిపారు. డేటా చౌర్యం అత్యంత తీవ్రమైన నేరమని.. దీన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ప్రకటించారు. జగన్‌కు తన మన అనే బేధాలేవీ లేవని..ఆయనను ఇంటికి పంపాలని.. కుదిరితే చర్లపల్లి జైలుకు పంపాలన్నారు. ప్రజలు బాగుండాలంటే పరిపాలన బాగుండాలన్నారు. గతంలో కూడా అవినతి ఉంది కానీ .. కొండలు దోచేంత అవినీతి లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తాను కోరుకుంటే ముఖ్యమంత్రిని కాలేనని ప్రజలు కోరుకుంటేనే ముఖ్యమంత్రి అవుతానన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో జనసేనది కీలకమైన పాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. పంచకర్ల రమేష్ బాబుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పంచకర్లకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

## గోదావరికి పెరుగుతున్న వరద ప్రవాహం

అమరావతి, జూలై 20 (మనం న్యూస్): తెలంగాణ, ఏపీలో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరి నదికి వరద ప్రవాహం గంటగంటకు పెరుగుతుంది. దీంతో కోనసీమ జిల్లాలతో పాటు నది ప్రవాహ ప్రాంతంలో ఉన్న మండలాలకు వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ కారణంగా పాపికొండల విహారయాత్రను పర్యాటక శాఖ అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. కోనసీమ జిల్లా గోదావరి నది పాయలో పెరిగిన వరద ప్రవాహంతో పి.గన్నవరం మండలం బూరుగులంక రేవులో తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. దీంతో బూరుగులంక, ఊడిమూడిలంక, అరిగెలవారిపేట, జిపెద్దపూడిలంక ప్రాంతాలకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. గ్రామస్థులు పడవలతో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో ఎదువాగు వంతెన నీట మునిగింది. 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాల చింతూరు వరరామ చంద్రపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు వద్ద ఉన్న శబరి నీటిమట్టం 29.5 అడుగులకు చేరుకుంది. కొండరాజపేట వద్ద రహదారిపై వరద నీరు చేరడంతో అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాల వల్ల గోదావరి వరద ఉధృతి స్వల్పంగా పెరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అప్రమత్తమైంది. ముందస్తుగా ప్రభావిత జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు సహాయక చర్యలకు అల్లూరికు ఎన్డీఆర్ఎఫ్, ఏలూరుకు రెండు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. విపత్తుల నిర్వహణ సంస్థలో స్టేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర సహాయం కోసం 24 గంటలు 1070, 18004250101 ఈ స్టేట్ కంట్రోల్ రూమ్ నంబర్లు అందుబాటులో ఉంటాయి. జిల్లాల్లో మండల స్థాయిలో కూడా అధికారులు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. బోట్లు, మోటర్ బోట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించడం చేయరాదని సూచించారు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదని ఏపీ విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.

### ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు

బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారు. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం కదులుతోందన్నారు. దీన్ని ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని తెలిపారు. ఈ పరిస్థితి మరో ఐదు రోజులపాటు కొనసాగుతుందని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎల్లో వార్నింగ్ ప్రకటించామన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదు అంటూ తుఫాన్ల హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు.. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాల వల్ల గోదావరి వరద ఉధృతి స్వల్పంగా పెరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అప్రమత్తమైంది. ముందస్తుగా ప్రభావిత జిల్లాల యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రపంచంతో పోటీ పడగలం

(మొదటిపేజీ తరువాయి)

ఆ మేరకు పాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక రూపకల్పన చేయాలన్నారు.. బోధనలో, శిక్షణలో ఫ్యూచర్ టెక్నాలజీ వినియోగంపై కార్యాచరణకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే సమావేశం నాటికి వీటిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.. మనం రెండు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాం.. ఒకటి పాఠశాల విద్య, రెండోది ఉన్నత విద్య.. పాఠశాల దశ నుంచి ఉన్నత విద్య వరకు ఈ రెండింటిని అనుసంధానం చేయాలి. పాఠ్యప్రణాళిక కూడా సమ్మిళితం చేయాలి.. ఇది ప్రధాన లక్ష్యం అని తెలిపారు సీఎం వైఎస్ జగన్. ఇక, ఉన్నత విద్యలో మరింత మెరుగైన సంస్కరణలు అవసరం. ఇండియాలో ఏఐ వంటి వర్టికల్స్ అభివృద్ధి చాలా తక్కువగా ఉంది. వాటిని బోధించే సిబ్బంది కొరత కూడా ఎక్కువుగా ఉంది. వీటిని పాఠ్యప్రణాళికలో భాగం చేయాల్సిన అవసరం ఉందన్నారు సీఎం జగన్.. ఉదాహరణకు ఫైనాన్స్ సబ్జెక్టనే తీసుకుంటే.. బీకామ్ కాకుండా మరో వర్టికల్ ఇందులో లేదు. బీకామ్‌లో ఫైనాన్స్‌కే సంబంధించిన ఇతర వర్టికల్స్ ఏవీ అందుబాటులో లేవు. అక్కడితో ఆగిపోవాల్సిన పరిస్థితి. రిస్క్ మేనేజిమెంట్, అసెట్ మేనేజిమెంట్, రియల్ ఎస్టేట్ మేనేజిమెంట్, ఫైనాన్స్ వంటి అంశాలను కరిక్యులమ్లో భాగంగా చేయాలి. ఎందుకు వీటిని కరిక్యులమ్లో భాగంగా అందుబాటులోకి తీసుకునిరాలేకపోతున్నామంటే.. ఈ వర్టికల్స్ను బోధించే సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడమే. వీటికి సంబంధించిన కంటెంట్ అందుబాటులో ఉన్నా అమల్లోకి తీసుకునిరాలేని పరిస్థితి. వెస్టర్న్ వరల్డ్‌లో వీటికి సంబంధించిన ఫ్యాక్టలీ ఉంది, ఇవన్నీ అక్కడ కరిక్యులమ్లో భాగంగా ఉన్నాయన్నారు సీఎం జగన్. కరిక్యులమ్లోకి వాటి అన్నింటినీ తీసుకుని రావడమన్నది ఇక్కడ చాలా ముఖ్యమైన అంశం అన్నారు సీఎం జగన్.. వర్చువల్ రియాలిటీ, అగ్మెంటెడ్ రియాలటీ వంటి అంశాలు కరిక్యులమ్లో చేర్చాలి. ఆ స్థాయికి తీసుకుని పోవాలి. ఇది కేవలం ఒక సంస్థకే పరిమితం కాకుండా పెద్ద సంఖ్యలో స్కూళ్లు, కాలేజీల్లో ఈ కరిక్యులమ్ని తీసుకునిరావాలి. ఒక తరంలో వీటిని మనం నేర్పించగలిగితే.. ఆయా వర్టికల్స్లో మనం నిపుణులను తయారుచేయగలుగుతామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 6వ తరగతి నుంచి తరగతి గదులు డిజిటలైజేషన్ ప్రక్రియను చేపట్టాం. ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. మొత్తం 63వేల తరగతి గదులలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబరు ఆఖరు నాటికి ఈ 63వేల తరగతి గదులను డిజిటలైజ్ చేయబోతున్నాం. ఇప్పటికే 32వేల తరగతిగదుల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ముగిసింది. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్టును అమలు చేస్తున్నాం. బైలింగువల్ టెక్ట్‌బుక్స్ పంపిణీ చేస్తున్నాం. ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాం. 8వతరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా ఇస్తున్నాం. ఈ మార్పులన్నీ ఏపీలోని స్కూళ్లలో చోటు చేసుకుంటున్నాయి. స్కూళ్లలో వస్తున్న ఈ మార్పులను ఇప్పుడు ఉన్నత విద్యతో సమ్మిళితం చేస్తూ.. మరింత ముందుకు ఎలా తీసుకువెళ్లాలన్నదే మనముందున్న సవాలు అన్నారు. ఇక, పాఠశాల స్థాయిలో కూడా బోధనతో పాటు బోధనా విధానాలు కూడా ఎలా మార్పుతీసుకురావాలన్నది ముఖ్యమైన అంశం అన్నారు సీఎం జగన్.. ఇంకా స్టేట్ సిలబస్, నేషనల్ సిలబస్, సీబీఎస్ఈ వంటి అంశాలకే పరిమితం కాకుండా.. ఐబీ (ఇంటర్నేషనల్ బాకలారియేట్) యుగంలో ఉన్నాం. మనం వాటిని అవలంబించలేకపోతే, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను ఒడిసి పట్టుకోలేకపోతే.. వెస్టర్న్ కంట్రీస్లో పిల్లలు మాదిరిగా మన పిల్లలు వాటికి సమాధానాలు చెప్పగలిగే స్థితిలో ఉండరు. ఐబీలో వారి ప్రశ్నల స్థాయికి, మనకి చాలా తేడా ఉంది. వెస్టర్న్ వరల్డ్లో ఉన్న బోధనాస్థాయిలను అలవర్చుకుంటేనే మన పిల్లలు కూడా ఆ స్థాయికి చేరి పోటీపడగలుగుతారు. దీనికోసం ప్రశ్నావిధానం మారాలి. పిల్లలకు బోధించే విధానంలో కూడా మార్పు రావాలి. కరిక్యులమ్లో కూడా మనం వాళ్లకంటే ఏ మేరకు మెరుగుపర్చుకోవాల్సింది ఉందన్న విషయాన్ని పరిశీలించాల్సి ఉంది. ఆ స్థాయిలో లేకపోతే వాటిని చేరుకోవడానికి ప్రయత్నించాలి. వీటన్నింటినీ మన కరిక్యులమ్లో భాగంగా చేయగలిగినప్పుడే మన పిల్లలు వాళ్లతో పోటీపడగలుగుతారు. మనం 3వతరగతి నుంచే టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్, ప్లస్-1, ప్లస్ -2 లెవల్లో సీనియర్ పరీక్షలను మన కరిక్యులమ్లో భాగం చేయబోతున్నాం. ఈ మార్పులన్నీ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటున్న పేదవిద్యార్థుల కోసం చేస్తున్నాం. ఈ మార్పులన్నీ పేదపిల్లలకు అందించగలిగితే.. అది గొప్ప మార్పు అవుతుంది. అదే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో చేస్తున్నాం అన్నారు జగన్. ప్రభుత్వ బడుల్లో మౌలికసదుపాయల కల్పనలో వచ్చిన మార్పులను కూడా మీరు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. 5వ తరగతి వరకు స్మార్ట్ టీవీ ఏర్పాటు చేశాం. 6వతరగతి నుంచి ప్రతి తరగతిగదిలోనూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేశాం. వీటి మీద కూడా మీరు దృష్టి పెట్టాలి. పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తియ్యే వరకు భరోసా అందించాలన్నదే మా ప్రయత్నం. దేశంలో ఆంధ్రప్రదేశ్లో మాత్రమే నూటికి నూరు శాతం ఫీజురీయింబర్స్మెంట్ అమలవుతోంది. అంతే కాకుండా రూ.20 వేల వరకు పిల్లలకు బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులు కూడా చెల్లిస్తుంది. మా ప్రభుత్వం మానవ వనరుల మీద పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఐబీతో కలిసి ఒక కొత్త సిలబస్ను రూపొందించబోతున్నాం. అది దేశానికే బెంచ్మార్క్ కాబోతుంది. రాబోయే రోజుల్లో ఐబీ, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ కలిసి టీచింగ్ మెథడాలజీని, పాఠ్య ప్రణాళికను మార్చబోతున్నాం. దీనికి కావాల్సిందల్లా మీ లాంటి వ్యక్తుల సహకారం. అప్పుడు కల సాకారమవుతుంది. ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నాం అన్నారు సీఎం జగన్..

## కలిసికట్టుగా పని చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాక్ ఆఫీస్ బృందంగా దాదాపు 10మంది సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పనితీరును కమిటీ సభ్యులు మదింపు చేయనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలోనే సరిదిద్దుకునేలా కమిటీలు ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. నాలుగు స్థాయిల్లో ప్రతీ ఒక్కరి పనితీరును పరిశీలించి వారికి పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతీ ఇన్‌చార్జ్ పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు యాక్షన్ ఎలాన్‌ను కమిటీలు ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాకాఫీస్ బృందంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్చార్జ్ పనితీరును కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలో తప్పులు సరిదిద్దుకునేలా ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. బూత్ స్థాయి నుంచి ఇంఛార్జి స్థాయి ప్రతీ ఒక్కరి పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన ప్రాధాన్యత ఇచ్చి పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరి భవిష్యత్‌గు భరోసా ఇచ్చే లక్ష్యంతో చంద్రబాబు దీన్ని ప్రారంభించి నట్లుగా తెలుస్తోంది. పార్టీలో పలు వ్యవస్థలు ఇప్పటికే చురుగ్గా పని చేస్తున్నాయి. అయితే పర్యవేక్షణ అనేది చాలా ముఖ్యం కాబట్టి.. ఈ అంశంపై చంద్రబాబు ఎక్కువగా దృష్టి సారించినట్లుగా చెబుతున్నారు.

## పవన్ మాటలకు.. చేతలకు పోలీకేది?

న్యూఢిల్లీ/అమరావతి జూలై 20 (మనం న్యూస్): పవన్ ఆలోచనలకు, చేతలకు పోలిక లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తి బిజెపితో అంటకాగడం సరికాదన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఎన్డీయే మీటింగ్ వచ్చారని తెలిపారు. పవన్ చేగువేరా డ్రెస్ వేసుకొనేవారన్నారు. ఆయన లైబ్రరీలో కూడా వామపక్ష పుస్తకాలు ఉండేవని, చదివేవారని... తాము కూడా గతంలో దగ్గర అయ్యామని తెలిపారు. వైసీపీని ఓడించాలని పవన్ కళ్యాణ్ తిరుగుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, టీడీపీతో కలిసి పవన్ కళ్యాణ్ వైసీపీని ఓడించాలని అనుకుంటున్నారని చెప్పారు. ప్యాకేజీని పాచిపోయిన లడ్డుతో గతంలో పవన్ కళ్యాణ్ పోల్చారని గుర్తు చేశారు. టీడీపీ, బీజేపీ కలుస్తుందో లేదో తెలియదన్నారు. టీడీపీ వాళ్ళతో కలుస్తుందో కూడా తెలియదని.. చంద్రబాబు కూడా ఎక్కడ చెప్పలేదన్నారు. పవన్ కళ్యాణ్‌ను యువత నమ్మతోందని.. వారికి అన్యాయం చేయొద్దని అన్నారు. నాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసినంత మాత్రాన నాకు ఏమి కాదని అన్నారు. పవన్ కళ్యాణ్ సంధానకర్తగా వ్యవహరించొద్దని సూచించారు. కేంద్రం విభజన హామీలు సహితం అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఏపీ మాత్రమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హోదా పోయిందని, ప్యాకేజీ లేదని.. స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నారని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ దొంగ చేతికి ఇచ్చినా రూ.3 లక్షల కోట్లు వస్తాయని.. కానీ రూ.30 వేల కోట్లకు ఆదానికి ఇచ్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇది అడిగితే జగన్ జైలుకు వెళ్తారంటూ నారాయణ వ్యాఖ్యలు చేశారు. మణిపూర్ మండిపోతుందని, ఈ విషయంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు కొన్ని నెలలుగా అల్లర్లు జరుగుతుండగా, మహిళలను వివగా చేసి లైంగిక వేధింపులకు పాల్పడి హత్య చేసిన ఉదంతం బయటికు రాగానే కేంద్రం స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్నాళ్లు మణిపూర్ అల్లర్లపై స్పందించని ప్రధాని, పార్లమెంటు లోపల మాట్లాడాల్సిన అంశాన్ని, మీడియాతో మాట్లాడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీ నంబర్ వన్ బ్లాక్ మెయిలింగ్ పార్టీలా మారిందని ఆరోపించారు. మణిపూర్‌లో అదానీ కంపెనీలకు 55 వేల ఎకరాల భూములు కట్టబెట్టడానికే తెగల మధ్య రిజర్వేషన్ అంశాలపై కోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జులై 26న దేశవ్యాప్తంగా సేవ్ మణిపూర్ పేరుతో సీపీఐ మణిపూర్‌కు మద్దతుగా కార్యక్రమాలు చేపడుతోందన్నారు. తెలుగు రాష్ట్రాలకు బీజేపీ తీరని అన్యాయం చేసిందని, కేంద్రం విభజన చట్టాలను అమలు చేయడం లేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి పట్టించుకోవడం లేదని, కాజీపేటలో రైల్వే కోచ్ ఏర్పాటు చేయాలనేది 3040 ఏళ్ల కల అని పేర్కొన్నారు. కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో రూ.500 కోట్లతో డబ్బా రేకులు తెచ్చి పెట్టారని విమర్శించారు. గుజరాత్‌లో రూ.20 వేల కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారని నారాయణ పేర్కొన్నారు.

## కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన పనిలేదు

- సిఆర్‌ఓలో లక్కీడిప్‌లో సేవాటికెట్లు పొందిన భక్తులకు పే లింక్ ఎస్ఎంఎస్
- ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించి టికెట్ ప్రింట్ తీసుకోవచ్చు
- త్వరలో బ్రేక్ దర్శన టికెట్లకు కూడా ఈ సదుపాయం



తిరుమల,జూలై 20, మనం న్యూస్: తిరుమలలో ఆఫ్ లైన్ విధానంలో శ్రీవారి ఆర్జితసేవలు, బ్రేక్ దర్శనం పొందిన భక్తులు టికెట్లు పొందే ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు టీటీడీ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. పే లింక్ ఎస్ఎంఎస్ ద్వారా భక్తులు కౌంటర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్లైన్లో సొమ్ము చెల్లించి సేవా టికెట్లను ప్రింట్ తీసుకోవచ్చు. సిఆర్ఓలో లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవాటికెట్లను భక్తులకు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. ఈ విధానంలో టికెట్లు పొందిన భక్తులు కౌంటర్ వద్దకు వచ్చి సొమ్ము చెల్లించి టికెట్లు పొందాల్సి వచ్చేది. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పే లింక్ ను పంపుతారు. భక్తులు ఆ లింక్ పైన క్లిక్ చేసి యుపిఐ లేదా క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు ద్వారా ఆన్లైన్ లో సొమ్ము చెల్లించి సేవా టికెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఈ నూతన విధానాన్ని ప్రస్తుతం సిఆర్వోలోని లక్కీడిప్ కౌంటర్ల వద్ద ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. త్వరలో ఎంబీసీ-34 కౌంటర్ వద్ద విచక్షణ కోటాలో కేటాయించే ఆర్జిత సేవా టికెట్లు, బ్రేక్ దర్శన టికెట్లకు కూడా ఈ విధానం అమలుకానుంది.

## కొండెక్కి.. దిగి రాని టమోటా.. కేజీ ధర రూ.100లు

- సామాన్య మధ్య తరగతి కుటుంబాలు బెంబేలు



చంద్రగిరి, జూలై 20, మనం న్యూస్ : గత 20 రోజులుగా టొమాటో కొండెక్కి 1కేజీ ధర రూ 100 నుండి రూ200 లు మార్కెట్లో పలికుతుంది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు టమోటో తినడానికి కొండెక్కిన టమోటాను దిగురా దిగిరా.... అంటే.... రాను రాను అంటూ టమోటో ప్రజలను బెంబేలు పెడుతున్నది. నిత్యావసర కూరగాయలలో టమోటో ఒకటి. ప్రస్తుతం వర్షం బావ పరిస్థితులతో పంట చేతికి రావట్లేదు రైతులు చెబుతున్నారు. అయితే డిమాండ్ భారీ పెరగడంతో వ్యాపారస్తులు ధరలు పెంచేశారు. ప్రతి కుటుంబంలో ఇంట్లో ఏ కూర వండిన అందులో కనీసం ఒక టమోటో వేస్తుంటారు. అలా టమోటో వాడకం ఎక్కువగా ఉంటుందని చెప్పవచ్చు, ఒక నెల ముందు వ్యాన్‌లో రూ100/లకు 4 నాలుగు నుంచి 5 కేజీలు టమోటో అమ్మేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడైనా టమోటో ధర రూ100/లు నుండి రూ 120/లు వరకు అమ్ముతున్నారు. చంద్రగిరి వారపు సంత మరియు కూరగాయల దుకాణంలో ప్రస్తుతం నిత్యవసర కూరగాయలు ధరలు ప్రజల గుండెల్లో ఆందోళన చెందుతున్నారు. మార్కెట్‌లో కూరగాయలు కొనాలనుకుంటే భారీగా పెరిగిన నిత్యవసర కూరగాయలు ధరలు చూసి ప్రజలు హడలవుతున్నారు.

## కల్యాణ మండపం పనులను పరిశీలించిన ట్రస్ట్ బోర్డు చైర్మన్



శ్రీకాళహస్తి, జూలై 20, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ కళ్యాణమండపం సుమారు రూ 34 లక్షలతో ఆధునికత పనులనుచేపట్టారు. పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ శాఖ సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. అయన ఇంజనీరింగ్ శాఖ అధికారులు తగు సూచనలను చేశారు.

## ఫుట్‌బాల్ అసోసియేషన్ కోశాధికారిగా డా.ఎం.పవన్ కళ్యాణ్



కుప్పం, జూలై 20, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గం సంబంధించి ఫుట్ బాల్ అసోసియేషన్ కోశాధికారి గా డా.ఎం. ఎవన్ కళ్యాణ్ గారిని ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్,కార్య దర్శి డానియల్ ప్రదీప్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో నూతన ఫుట్ బాల్ అసోసియేషన్ కి నన్ను కోశాధికారి గా నియమించినందుకు రాష్ట్ర కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ పదవి రావడానికి కృషి చేసిన హేమంత్ కుమార్ రెడ్డి కూడా ధన్యవాదాలు తెలిపారు.

## భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్ర విజయవంతం

- మా హామీలకు జనం నీరాజనం.. టిడిపి వెల్లడి



తిరుపతి, జూలై 20, మనం న్యూస్: ఎన్టీఆర్ జయంతి నాడు మొదలైన తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు భరోసా బస్సు యాత్ర తిరుపతి జిల్లాలో విజయవంతంగా సాగిందని తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా ముందు తెలుగు తమ్ముళ్లు రుద్రకోటి సదాశివశీ , వేణుగోపాల్ నాయుడు తదితరులతో కలిసి నరసింహ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు బస్సులతో మొదలైన ఈ భరోసా యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 125 కాన్స్టెన్సీలలో పర్యటించి, ఆయా నియోజకవర్గాలలోని టిడిపి నేతలు , ప్రజల సమస్యలను తెలుసు కున్నారన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వం అరాచకాల దోపిడిల గురించి జనం కథలు కథలుగా మా పార్టీ నాయకులతో మొర పెట్టుకున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అలాగే 1,500 పెన్షన్ రైతులకు ఏడాదికి 20వేల రూపాయలు , నిరుద్యో గులకు భరోసా ఇలా ఎన్నో హామీలను ప్రజల్లోకి ఈ రథయాత్ర ద్వారా తీసుకెళ్లామని తెలియజేశారు.

# ఎస్వీ, సంస్కృత విశ్వవిద్యాలయాలతో తాళపత్రాల స్కానింగ్‌పై ఎంఓయులు చేసుకోవాలి

- టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి





తిరుమల,జూలై 20, మనం న్యూస్: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం,జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంతో ఎంఓయులు చేసుకుని వారి వద్ద ఉన్న తాళపత్రాలను డిజిటైజ్ చేయాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఆదేశించారు.శ్రీ వేంకటేశ్వర మ్యాన్ స్క్రిపట్స్ ప్రాజెక్ట్ ప్రగతిపై ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో గురువారం ఆయన సమీక్ష జరిపారు. ఈ సంధర్భంగా ఈవో మాట్లాడుతూ, ఇప్పటిదాకా డిజిటైజ్ చేసిన తాళపత్రాల్లో సమాజానికి ఉపయోగ పడే అంశాలున్న వాటిని పుస్తక రూపంలో తేవడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందు కోసం అవసరమైనంత మంది స్కాలర్స్‌ను నియమించుకోవాలని సూచించారు. గత రెండు నెలలతో పోల్చితే ప్రాజెక్ట్ ప్రగతి బాగుందని అన్నారు.సనాతన జీవన ట్రస్ట్ కు చెందిన శ్రీ శశిధర్ ను సంప్రదించి ఆయన విరాళంగా అందిస్తానని చెప్పిన తాళపత్రాల స్కానర్ ను త్వరగా తెప్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు . తాళ పత్రాల సేకరణకు సంబంధించిన ఆరు నెలల ప్రణాళిక తయారు చేసుకుని దానికి అనుగుణంగా పని చేయాలన్నారు. తాళపత్రాల్లో మిస్ అయిన అక్షరాలను పొందు పరచగలిగే సాఫ్ట్ వేర్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత వ్యక్తులతో చర్చించాలని ఈవో సూచించారు. ప్రస్తుతం ఉన్న తాళపత్ర బండిల్స్ లో మిగిలిన సుమారు వెయ్యి బండిల్స్‌ను రాబోయే మూడు నెలల్లో స్కానింగ్ పూర్తి చేయాలని ఈవో చెప్పారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, మ్యాన్ స్క్రిపట్స్ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీమతి విజయలక్ష్మి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్ ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## యూనిఫాం సివిల్ కోడ్‌కి (యుసిసి) మేం వ్యతిరేకం

- నియోజకవర్గమైనార్టీ అధ్యక్షుడు జాకీర్





కుప్పం, జూలై 20, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ మాట్లాడుతూ ముస్లిమేతరులు కూడా వ్యక్తిగత చట్టాల ద్వారా ప్రస్తుతం అనుభవిస్తున్న వారి సంప్రదాయ హక్కులను కోల్పోతారు. సిక్కులు, క్రిస్టియన్లు మరియు ఆదివాసీలు కూడా అనేక హక్కులను కోల్పోతారు.అందరికీ ఒకటే సైజు సరిపోతుందన్న పద్ధతిలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని ప్రతిపాదించారని, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అని కుప్పం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ తెలిపారు. మన సమాజంలో భిన్నసంస్కృతులు ఉన్నాయని చెబుతూనే వైవిధ్యతకు సవాల్ విసరడమే కాకుండా భిన్నత్వంలో ఏకత్వానికి పెద్ద ముప్పుగా యూసీసీ పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. 'భారతదేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు ఆలోచనకు నేను పూర్తిగా వ్యతిరేకం. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకైన భారత్లో ఉమ్మడి పౌరస్మృతి అములు పెద్ద ముప్పు గా పరిణమిస్తుంది. రాజ్యాంగంలోని అధికరణ 29 ద్వారా మైనారిటీల హక్కుల పరిరక్షణకు, గౌరవించేందుకు లౌకిక దేశంగా భారత్ గర్విస్తోం ది. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కూడా గిరిజనుల సంప్రదాయాలు, ఆచారాలకు జిల్లా, ప్రాంతీయ మండళ్ల ద్వారా రక్షణకు హామీనిస్తుంది. గిరిజన వర్గాలను ఛిన్నాభిన్నం చేసేదిగానూ వారి సంప్రదాయాలు, ఆచారాలకు, హక్కులను హరించవచ్చును.

## గడపగడపకు ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే





బంగారుపాలెం, జూలై 20, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా పెద్దాయన పుంగునూరు శాసనసభ్యులు రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాలు మేరకు మన పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు గురువారం గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అంత ఉందా లేదని అడిగి తెలుసుకుంటూ గడప గడప కార్యక్రమాన్ని కొనసాగించారు.ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం పూర్తిచేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌కే దక్కిందని పూతలపట్టు ఎమ్మెల్యే మహిళలకు తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల కోసం 108. 104. ఆరోగ్యశ్రీ. అమ్మ ఒడి. రైతు భరోసా. 45 సంవత్సరాలు నిండా ప్రతి మహిళకు 18. వేలు రూపాయలు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ అని అన్నారు. జగనన్న ఇంటి పట్టాలు. జగనన్న ఇంటి స్థలాలు. రాష్ట్ర ప్రభుత్వమే నిరుపేదల కోసం ఇస్తున్నారని అన్నారు.త్వరలో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుక ఇవ్వడమే మన అందరూ బాధ్యత అని అన్నారు. అంతకుముందు ఎంపీపీ అమరావతి. వైస్ ఎంపీపీ. శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి .ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చేయని విధముగా జగన్మోహన్ కే దక్కిందని కార్యక్రమంలో మహిళలకు తెలియజేశారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అప్పటికప్పుడే అధికారులు వెంటబెట్టుకుని ఆ సమస్యను పరిష్కరిస్తూ గడప గడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి. జడ్పిటిసి సోమశేఖర్.తిమ్మోజి పల్లి ప్రకాష్ రెడ్డి. మహాసముద్రం వైయస్సార్ పార్టీ యువ నాయకుడు మాజీ సర్పంచ్ శరత్ రెడ్డి. మిధున యువసేన అధ్యక్షులు సేవాదళా సమితి అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. మండల ఎస్సీస్ అధ్యక్షులు నాగరాజా. ఎంపీటీసీలు హేమచంద్ర. చాంద్ బాషా. రఘు. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ బెన్ రాజ్. డిటి. కార్యదర్శులు పోలీస్ సిబ్బంది. ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు. వాళ్లను సిబ్బంది. పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్‌పై వస్తున్న అపోహల గురించి నిజ నిర్ధారణ కమిటీ

- పరిశీలనకు అనుమతి కోరిన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జోగి రెడ్డి భాస్కర్ రెడ్డి వెల్లడి



తిరుమల, జూలై 20, మనం న్యూస్: శ్రీవారి భక్తుల సేవే పరమావధిగా టీటీడీ తరతరాలుగా పనిచేస్తోందని , తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జోగి రెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అనేక చర్యలు తి.తి.దే చేపడు తోందన్నారు. ఇదే క్రమంలో గత కొంతకాలం కిందట శ్రీవాణి ట్రస్ట్ ను ఏర్పాటు చేసిందని , అయితే దీని అమలుపై రాజకీయ విమర్శలు తలెత్తిన నేపథ్యంలో.... టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , ఈవో ఏవీ ధర్మారెడ్డిలు ... శ్రీవాణి ట్రస్ట్ పారదర్శకంగా నడుస్తోం దని స్పష్టం చేశారు. అంతేకాకుండా, శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేశారని , అయినప్పటికీ శ్రీవాణి ట్రస్ట్ పై అమలు అవుతున్న విధానం గురించి, ముఖ్యంగా నిధుల వినియోగం గురించి రాజకీయ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయని , అత్యంత సున్నితమైన ఈ అంశంపై శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తినే పరిస్థితి తలెత్తిందని , ఈ తరుణంలో హైందవ ధర్మ పరిరక్షణ ను బాధ్యతగా భావిస్తూ ..... తిరుపతి ప్రెస్ క్లబ్ ద్వారా శ్రీవాణి ట్రస్ట్ పై నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ అమలవుతున్న తీరుపై ఈ కమిటీ పరిశీలించి సమగ్ర నివేదికను కూడా భక్తుల ముందు ఉంచాలని భావిస్తోందన్నారు. రాజకీయ పార్టీల ముందు కూడా ఉంచాలని నిర్ణయించా మన్నారు. ఈ తరుణంలో శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణ అంశాలకు సంబంధించి అన్ని అంశాల సమగ్ర అనుమతి ఇవ్వాల్సిందిగా టీటీడీని కోరుతున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ సంజీవి సునీల్ పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు ఆశీస్సులు తీసుకున్న మణి గోపాల్



కుప్పం, జూలై 20, మనం న్యూస్: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యాదవ సాధికార కన్వీనర్ మణి గోపాల్ జన్మదిన సందర్భంగా గురువారం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది..

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ప్రభాకర్



కుప్పం, జూలై 20, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటి కి సంబంధించి ఎం .ప్రభాకర్ కు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఎన్ను కొన్నారు గతంలో 1974 నుండి 1980 ఆర్ఎస్ఎస్ సభ్యులుగా తరువాత 1984నుండి 1987 వరకు ముళ బాగల్ బిజెపి ప్రెసిడెంట్ గా మరియు హౌసింగ్ బోర్డు ప్రెసిడెంట్ గా అలాగే కోలార్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గా వార్డు సభ్యులుగా ఉంటూ ప్రస్తుతంఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు అందుకు గానుభారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరికికి మరియు జిల్లా బీజేపీ నాయకులకు ధన్యవా దాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## భూ తగాదాల్లో రైతు హత్య



రామకుప్పం, జూలై 20, మనం న్యూస్ : రామకుప్పం మండలం మనేంద్రం గ్రామ పంచాయితీ మొద్దులు వంక గ్రామ సమీపంలో గురువారం ఇద్దరు రైతులు భూతాగాదాల్లో రవి40 రైతుని జగప్పఅనే రైతు గడ్డపారతో తలపై కొట్టి హత్య చేసి పోలీస్టేషన్‌లో లొంగిపోయాడు ఆవులుకుప్పం రవికి మొద్దులు వంక మిస్త్రీ గోపాలప్ప కుమారుడు జగప్పకి అప్పుడప్పుడు ఆస్తి గొడవలు ఉండేవి గురువారం ఇద్దరూ పొలం వద్ద మాట మాట పెరిగి గొడవలతో జగప్ప గడ్డపారతో రవితలపై కొటడంతో అక్కడిక్కడే మృతి చెందారని రవి భార్య తెలిపింది జరిగిన సంఘటనతో ఆవులకుప్పం గ్రామస్తులు ఆవేశంతో హత్య చేసిన జగప్ప నాలుగు ఇండ్లకు పెట్రోలు పోసి నిప్పంటించారు రామకుప్పం పోలీసులు మరియు కుప్పం గ్రామీణ సి. ఐ రియాజ్ అహ్మద్ మరియు వి. కోట సి. ఐ దైవసహాయం సంఘటనా స్థాలానికి చేరుకొని పోలీసు బందో బస్తూ ఏర్పాటు చేసి మరణించిన రవి శవాన్ని పోర్టు మార్థం కోసం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తహసీల్దారు ఆఫీసు ఎదుట విఆర్ఏల నిరసన



రామకుప్పం, జూలై 20, మనం న్యూస్ : రామకుప్పం మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం వి. ఆర్. ఏలు తమ డిమాండ్లు సాధనకోసం నిరసన వ్యక్తం తెలియజేశారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ సహాయకులు (ఆర్. ఏ) లు గా పనిచేస్తున్న వారు తమ డిమాండ్లు 1)పేస్కేలు నెలకు 26 వేలు చేయాలి 2)నామనీలుగా పనిచేస్తున్న వి. ఆర్. ఏ లకు ఉద్యోగాలు ఇవ్వాలి 3)4 వతరగతి ఉద్యోగులుగా గుర్తించాలి 4) అర్హులైన వారికి వి.ఆర్. ఏ నుండి వి. ఆర్వోలుగా ప్రమోషన్ అటెండర్ గా పనిచేస్తున్న వారికి వాచ్ మెన్ గా ప్రమోషన్ ఇవ్వాలి 5)పరీక్షలు లేకుండా గ్రేడ్ 1వి. ఆర్. ఓగా ప్రమోషన్ ఇవ్వాలి 6)60 సవత్సరాలు పైబడిన ప్రతి వి. ఆర్వోలు కుటుంబానికి ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్లుతో నీరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల వి. ఆర్. ఏ సంఘం అధ్యక్షడు జి. కృష్ణప్ప కె. శివ టి. వి రమణ లలితకుమారి ముక్తియార్ బాషా చందన మజీద్ తదితర వి. ఆర్ ఏలు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

- ప్రతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల సమావేశం
- రాజకీయ పక్షాలు బిఎల్ఏను నియమించుకుని జాబితాను పంపండి
- జిల్లా కలెక్టర్





చిత్తూరు, జూలై 20,మనం న్యూస్ : ఎన్నికల సజావు నిర్వహణలో ఓటరు జాబితా ప్రధాన భూమిక పోషిస్తుందని, జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే నివృత్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం లో ఓటర్ల జాబితా సవరణ పై డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు నమోదు, మార్పులకు సంబంధించి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్పు, తొలగింపు జాబితాను ప్రతి శనివారం సచివాలయ పరిధిలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ఇందులో ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే తరువాతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో లేదా బుధవారం జిల్లా స్థాయిలో జరిగే రాజకీయ పార్టీ సమావేశంలో తెలుపవచ్చునని అన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా జిల్లాలోని 7 నియోజకవర్గాల పరిధిలోని 1,737 పోలింగ్ స్టేషన్ లకు బి ఎల్ ఓ లను నియమించి వారి జాబితాను వెబ్ సైటు నందు ఉంచడం జరిగిందని, దీనికి అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ బిఎల్ఏ లను నియమించి జాబితాను తమకు అందజేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు లేదా తొలగింపు సందర్భంగా నిర్దేశించిన ఫారంలపై బిఎల్ఓలు ధృవీకరణ సంతకం చేస్తారని, రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏ లు లేదా దరఖాస్తుదారుని ఇంటి పక్కన ఉన్నవారు లేదా మరణించిన వారి బంధువులు ఇలా ఎవరైనా ముగ్గురు సాక్షులుగా సంతకం చేస్తే మరింత పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించవచ్చునని ఆయన కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటర్ల జాబితా సవరణ నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడిఓ లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు. ఎపిక్ కార్డులకు ఆధార్ లింక్ ప్రక్రియ జిల్లాలో 91.87 శాతం పూర్తి అయ్యిందని, వంద శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 20 జులై 2023 నాటికి 7,66,708 మంది పురుషులు, 7,79,874 మంది స్త్రీలు, 109 మంది హిజ్రాలు మొత్తం 15,46,691 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, పేరు మార్పు చేర్పులకు సంబంధించి 4,348 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, దీనికి సంబంధించి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలోవై. యస్. ఆర్ పార్టీ ప్రతినిధి ఉదయ్ కుమార్, బిజేపి పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ చిట్టిబాబు, టిడిపి పార్టీ జిల్లా సెక్రెటరీ సురేంద్ర కుమార్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ సెక్రెటరీ పరదేశి,జిల్లా బి.ఎస్.పి పార్టీ ఇంచార్జ్ కుమార స్వామి, సిపిఎం పార్టీ జిల్లా సెక్రెటరీ గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## పుంగనూరులో నర్సు ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, జూలై 20, మనం న్యూస్ : పుంగనూరులో ఓ నర్సు గురువారం కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఘటనకు సంబంధించి బాధితురాలు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పుంగనూరు పట్టణం రామసముద్రం రోడ్డులోని ప్రకాష్ కాలనీలో కాపురం ఉంటున్న బాలాజీ భార్య గాయత్రి (23) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఈ క్రమంలో భర్త బాలాజీ భార్యను అనుమానిస్తూ గత కొంత కాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన గాయత్రి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి ప్రధమ చికిత్సలు అందించారు. అనంతరం ఆమెను అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణపాయం తప్పి కోలుకుంటోంది. ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

- ఆర్‌డిఓ



చిత్తూరు,జూలై 20, మనం న్యూస్ : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆర్డీఓ రేణుక అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్ స్థాయి అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ అంటరానితనం, మూఢ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు.కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు.విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు, తద్వారా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో రామాంజులు నాయక్, తహశీల్దార్‌లు, పోలీసులు, పలు శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే ప్రభుత్వం

- పారదర్శకంగా జగనన్న సురక్ష
- ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- 3,851 సరిఫికెట్లు పంపిణీ



తిరుపతి రూరల్, జూలై 20, మనం న్యూస్: ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా సీఎం జగనన్న ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ముందు తిరుపతి రూరల్ మండలంలో విద్యానగర్, ఓటేరు, చంద్రగిరి మండలంలో శానంబట్ల, ఎ.రంగంపేట, పాకాల మండలంలో మద్దినాయన పల్లి సచివాలయాల్లో సరిఫికెట్ల పంపిణీ చేపట్టారు. ప్రతి పంచాయతీలో మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. పారదర్శకంగా సర్టిఫికెట్ల జారీ సీఎం జగనన్న అర్హత కలిగిన 90 శాతం మంది ప్రజలకు ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతోందని మోహిత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 10 శాతం మందికి కూడా రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో చిన్నపాటి మార్పులు, వివిధ సర్టిఫికెట్లు అవసరం రీత్యా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వీరందరికీ కూడా ప్రభుత్వ పథకాలు మంజూరుకు జగనన్న సురక్ష దోహదం చేసిందన్నారు. ఏటా దాదాపు 26 పథకాల ద్వారా అర్హులకు రూ.1 లక్ష నుంచి రూ.1.20 లక్షల వరకు ఆదాయం చేకూరుతోందన్నారు. సీఎం జగనన్న పారదర్శక పాలనకు జగనన్న సురక్ష కార్యక్రమం అద్దం పడుతోందని అన్నారు. దేశంలో మరెక్కడా ఇటువంటి కార్యక్రమాలు అమలు కాలేదన్నారు. జగనన్న సారథ్యంలో ప్రజలకు సేవ చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరంగా ప్రజా సేవకు పరితపిస్తున్నారని స్పష్టం చేశారు. నేను కూడా సీఎం జగనన్న ఆశయ సాధనకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజల సేవకు అంకితమవుతానని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. తిరుపతి రూరల్ మండలం విద్యానగర్ సచివాలయ పరిధిలో 607, ఓటేరులో 1,150, చంద్రగిరి మండలంలో శానంబట్ల 627, ఎ.రంగంపేట 1,021, పాకాల మండలంలో మద్దినాయన పల్లిలో 446 తో మొత్తం 3,851 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఏదేని సర్టిఫికెట్ కోసం ధరకాస్తు చేసుకుని పొందాలంటే నిబంధనల మేరకు రుసుం తో పాటు నిర్దిష్ట సమయం పడుతుందన్నారు. ఇవేమీ లేకుండా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా సర్టిఫికెట్లు ఇప్పించే ప్రక్రియ చేపట్టారు. వాలంటీర్ ప్రతి ఇంటికి వెళ్ళి వారికి అవసరమైన సర్టిఫికెట్లు తెలుసుకొని ఇప్పించామన్నారు. ప్రజలు కూడా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పీటీసీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపిడిఓ లు, తహశీల్దార్ లు, ఇతర విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా మునిశేఖర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- బొజ్జల సుధీర్ రెడ్డి



తొట్టంబేడు, జూలై 20, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టశీబేడు మండలం చిట్టత్తూరు గ్రామ పంచాయితీకి చెందిన పుట్టా మునిశేఖర్ రెడ్డి గుండె నొప్పి వ్యాధితో హటాన్మరణం చెందడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుమారుడు రాజేష్ ని ఓదార్చుతూ మీ కుటుంబానికి తాము అండగా ఉంటామని మీ తండ్రి చేసిన సేవలు మరువ లేమని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ధ్వార ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాజీ ఏఎంసీ చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు సీనియర్ నాయకులు వేణు రెడ్డి, టి న్ ఎస్ ఫ్, రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, నాయకులు బాబు రెడ్డి, ప్రతాప్, సురేషరెడ్డి,ఎస్ సి సెల్ నాయకులు వెంకటయ్య, మణి, మునిచెంద్రారెడ్డి, రవిరెడ్డి, వినయ్, పచ్చా శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి గాయపడ్డ వ్యక్తి మృతి



మదనపల్లి, జూలై 20, మనం న్యూస్ : భార్యా భర్తలు గొడవ పడుతుండగా బావమరుదులు కల్పించుకుని బావపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో అతను తీవ్ర మనస్తపం చెంది ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ కు నిప్పు పెట్టాడు. సిలిండర్ పేరడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నెల 16 రాత్రి ఆదివారం మదనపల్లి మండలం సిటిఎంలో చోటు చేసుకున్న ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు గురువారం సాయంత్రం చెన్నైలో మృతి చెందాడు. మదనపల్లి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలంలోని దుబ్బు గానిపల్లి పంచాయతీ సిటిఎం నేతాజీ కాలనీలో కాపురం ఉంటున్న ఎం.బాబు (45), తన భార్యతో గొడవపడ్డాడు. పక్క వీధిలోనే ఉంటున్న బావమరుదులు మామను కొట్టి తీవ్రంగా గాయపరిచారు. దీంతో అవమానంగా భావించిన బాధితుడు బాబు(45) ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌కు నిప్పు పెట్టడంతో అది పేలి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని స్థానికులు 108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు వైద్య చికిత్స అందించారు. అనంతరం అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా కుదరదని డాక్టర్స్ చెప్పడంతో చెన్నైకి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు . ఘటనపై రూరల్ ఎస్సు సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలి

- ఇసుక అక్రమ రవాణాను జిల్లా కలెక్టర్ ఆపాలి
- భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు డిమాండ్



చిత్తూరు, జూలై 20, మనం న్యూస్: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ నగర్ కార్యదర్శి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు ఇల్లు నిర్మించుకోవాలన్నా ఇసుక అందుబాటులో లేకపోవడం రేట్లు పెంచడం భవన నిర్మాణ కార్మికులకు ఇసుక అందుబాటులో లేనందువలన భవన నిర్మాణ రంగా కార్మికులకు ఉపాధి ఉపాధి లేక వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే అది అధికార పార్టీకి సంబంధించిన వారి అండదండలతో వేలాది టన్నుల ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకకు తరలిస్తున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉన్నారని వ్యవహరి స్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా చిత్తూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇసుక అక్రమ రవాణాను వెంటనే ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక రిచ్ వద్ద కార్యక్రమం చేపట్టవలసినదని హెచ్చరించారు నిరసన కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి. సి .గోపీనాథ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు కే. మణి, ఏ.సత్యమూర్తి, దాసరి చంద్ర, యస్ .గురప్ప,పి.రఘు , కే.విజయ గౌరి, బి.కుమారి, కే.రమాదేవి, కే.కవిత, లత,శోభ, రాజేశ్వరి, శైలజ, రోజా పాల్గొన్నారు.

## గ్రామవాలంటీర్లు... వైసీపీతో జాగ్రత్త...!

- జనసేన నాయకులు దేవర మనోహర్



చంద్రగిరి, జూలై 20, మనం న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలంటీర్లను బానిసలుగా వాడుకుంటున్నారని జనసేన పార్టీ నాయకులు దేవర మనోహర్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలంటీర్లను అన్ని పనులకు వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యర్రావారిపాలెం మండలం ఉదయ మాణిక్యం గ్రామంలో ఒక మహిళా వాలంటీర్ నాటు సారా తయారు చేస్తుందన్న సమాచారంతో మూడు రోజుల క్రితం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు సోదాలు నిర్వహించి ఎలాంటి నాటు సారా లేదని ప్రకటించారన్నారు. కానీ రెండు రోజుల తర్వాత అదే మహిళా వాలంటీర్ రోడ్డుపై క్యాన్ తో నాటు సారా తరలిస్తుందని అరెస్టు చేసినట్టు ఆమెను రిమాండ్ కు పంపారన్నారు. గ్రామంలో నాటు సారా ఉన్నట్లు కేసు నమోదు చేస్తే వైసిపి నాయకుల పేర్లు బయటికి వస్తాయని కేసు నమోదు చేయకుండా రోడ్డుపై క్యాంతో వెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్సీబీ అధికారులు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. వాలంటీర్లు వైసీపీతో జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా దేవర మనోహర కోరారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చెప్పినట్టే వాలంటీర్లను అన్ని పనులకు వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైకాపా నాయకులే నాటు సారా తయారు చేయించి గ్రామంలో పంపిణీ చేయిస్తున్నారని విమర్శించారు. తీరా వాలంటీర్లు పట్టుకుంటే కనీసం స్పందించకపోవడం దారుణం అన్నారు. వైసిపి కుట్రలకు అరెస్ట్ అయిన మహిళా వాలంటీర్లు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న వైకాపా నాయకులను విచారణ జరపాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో రామచంద్రాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంజీవి హరి, వీర మహిళ లావణ్య పాల్గొట్, తిరుపతి అర్బన్ మండల అధ్యక్షుడు కిషోర్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధి

- ఎమ్మెల్యే భూమన అభివృద్ధిలో తిరుపతి ప్రత్యేక దృష్టి
- నగర మేయర్ డాక్టర్ శిరీష
- అభివృద్ధి లక్ష్యం, నగరంలో ఎటు చూసినా మౌలిక సదుపాయాలు - కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 20 మనం న్యూస్:చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్, 25వ డివిజన్లో సుమారు 32 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో గురువారం కొత్త సిమెంట్ రోడ్లు, కొత్త కాలువలు, త్రాగునీరు బోరును తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉప మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా తిరుపతి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తు న్నామని, అందులో భాగంగా గురువారం రోజు 17వ డివిజన్ పాత తిరుచానూరు రోడ్డు నందు గ్రీన్ ప్లాజా అపార్ట్మెంట్ సమీపంలో 22 లక్షల 75 వేల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మా ణాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే 25వ డివిజన్ కర్నాల వీధి, పల్లి వీధుల్లో 9 లక్షల 93 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, కాలవలు, బోర్ పాయింట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలలో తిరుపతి ప్రత్యేక అభివృద్ధి చెందిందని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ అభివృద్ధి పథంలో తిరుపతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని , నగర ప్రజల సహకారంతో ఇంత అభివృద్ధి చెందడం గర్వకారణ మని తెలిపారు. తిరుపతిలో సౌకర్యాలు కల్పించే విషయంలో అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలియజేశారు.కమిషనర్ హరిత ఐఎఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక అభివృద్ధి పనులుపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అందులో బాగంగా నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఈ సందర్భ oగా తెలియజేశారు. ఉప మేయర్ భూమన అభినయ్ మాట్లాడుతూ 50 డివిజన్లో రోడ్లు, కాలవలు పనులు చేపట్టడం జరుగుతున్నదని, కుంచించుకు పోయిన రోడ్ల విస్తరణ పనులు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా నూతన రోడ్లు నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, 12వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు యస్.కె.బాబు, కార్పొరేటర్లు తాళ్ళూరి రత్నకుమారి, కోటూరు ఆంజనేయులు, నరసింహ చారి, నగరపాలక యస్.ఈ. మోహన్, యం.ఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈలు మహేష్, దేవిక, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి 25 వేలు విరాళం



కదిరి, జూలై 20, మనం న్యూస్ : తనకల్లు మార్పురి వాండ్ల పల్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణకు 25000/- వేలు విరాళం వైఎస్ ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ అందించారు. ఈ విరాళాన్ని వైఎస్సార్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ తండ్రి కుమ్మరవాండ్ల పల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకట రమణ ద్వారా ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంగులయ్య, కోటకొండ క్రిష్టప్ప, దొడ్డెప్ప, త్రిలోక్, జయకుమార్, బలపాల చంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

- బొమ్మన శ్రీరాం రెడ్డి



గార్లదిన్నె, జూలై 20, మనం న్యూస్: శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం మరియు జగనన్న గోరుముద్ద పథకంని డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి పరిశీలించారు. అన్నము, పప్పు, సాంబారు, కోడిగుడ్లను పరిశీలించారు. విధ్యార్థులకు ఏజెన్సీ వారు నాణ్యమైన భోజనం అందిస్తుండటం సంతోషకరమని తెలాయజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు మడకశిరలో వైసీపీ సమీక్షా సమావేశం

- ముఖ్య అతిథులుగా ఇంచార్జి మంత్రి గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే తిప్పేస్వామిలు



మడకశిర, జులై 20,మనం న్యూస్: నేడు శుక్రవారం మడకశిరలో నియోజక వర్గస్థాయి వైసిపి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిపి కవిత సత్య నారాయణరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ తనయుడు జయరాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నేడు పట్టణంలోని పావగడ రోడ్డులో గల టిటిడి కల్యాణ మండపంలో ఉదయం 8 గంటలకు సమీక్షా సమావేశం ప్రారంభమవుతుందన్నారు. కావున నియోజక వర్గంలోని 5 మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు,కో కన్వీనర్లు,గహా సారథులు, నాయకులు తప్పకుండ హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాల్సిందిగా ఎంపిపి, చైర్మన్ లు కోరారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ పురుషోత్తమరెడ్డి



చిలమత్తూరు, జూలై 20, మనం న్యూస్ : మండల పరిధిలోని చిలమత్తూరు సచివాలయం-2 లో సర్పంచ్ సంధ్య అధ్యక్ష్యతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తోందని తెలిపారు. ఇంకా ఎవరైనా లబ్దిదారులు ఉంటే జగన్న సురక్షలో గుర్తించి తక్షణమే వారికి లబ్ధిపొందే విధంగా చూడాలని వాలంటీర్స్ ని ఆదేశించారు. జగనన్న కార్యక్రమాన్ని ప్రజలు ప్రజలందరూ సద్వినియోగము చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామ కష్ణరెడ్డి, సదాశివ రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, షాకిర్, హరీష్, సుధాకర్, వార్డు మెంబర్స్ చౌడప్ప, నాయకులు సూర్యనారయణ, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు గహసారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా

- రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్రకు ఘన స్వాగతం పలికిన వైసీపీ పార్టీ శ్రేణులు వాల్మీకి కులస్తులు
- జిల్లా సరిహద్దు కొడికొండ చెక్ పోస్ట్ నుంచి సోమందేపల్లి, పెనుకొండ మీదుగా అమ్మవారిపల్లి వరకు 200కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించిన వైసీపీ నేతలు, వాల్మీకి కులస్తులు
- భారీగా తరలివచ్చి పొగాకు రామచంద్రకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి కుటుంబ సభ్యులు
- వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడం, రాష్ట్రంలో మరో మారు జగనన్న ముఖ్యమంత్రి కావడమే తమ ధ్యేయమన్న పొగాకు రామచంద్ర

పెనుకొండ, జూలై 20, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. విజయ వాడ బీసీ భవన్‌లో బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి గురువారం ఉదయం బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి జిల్లా సరిహద్దు కొడికొండ చెక్ పోస్ట్ కు చేరుకోగానే ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలు, వాల్మీకి కులస్తులు పొగాకు రామచంద్ర కు ఘన స్వాగతం పలికి 200 కు పైగా వాహ నాలతో కొడికొండ చెక్ పోస్ట్ నుంచి సోమందేపల్లి, పెనుగొండ పట్టణాల మీదుగా అమ్మవారి పల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సోమందే పల్లి పట్టణంలోని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, వాల్మీకి మహర్షి విగ్రహాలకు పొగాకు రామచంద్ర వైసీపీ, వాల్మీకి నేతలతో కలిసి పూల మాలలు వేశారు. సోమందేపల్లి వైయస్సార్ కూడలిలో స్థానిక సర్పంచ్ గంగాదేవి మరియు వైసీపీ నాయకులు పొగాకు రామచంద్ర ను గజమా లతో సత్కరించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపు పై సోమందేపల్లి నుంచి పెనుగొండ పట్టణానికి చేరుకొని అంబేద్కర్, వాల్మీకి, వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. భారీగా తరలివచ్చిన వాల్మీకి కుల స్తులు, వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు, కార్యకర్తలతో పెనుగొండ మండ లం అమ్మవారిపల్లి గ్రామం జనసంద్రంగా మారింది. పెనుకొండ నియోజ కవర్గ మాజీ వైసీపీ సమన్వయకర్త చల్లాపల్లి బాబురెడ్డి, హిందూపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దీపిక భర్త వేణు రెడ్డి, పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులతో కలిసి పొగాకు రామ చంద్రను గజమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న పార్టీ వీర విధేయుడు, వాల్మీకి రథయాత్ర సారథి పొగాకు రామచంద్ర గారికి రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మంత్రివర్యులు, పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి చల్లాపల్లి బాబురెడ్డి కతజ్ఞతలు తెలియ జేశారు. రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర మాట్లాడుతూ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించే శక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఉందని రాష్ట్రంలో మరో మారు జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అవుతారన్నారు. తనను అభినందించడానికి ఉమ్మడి జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన వాల్మీకి కులస్తులకు, వైసిపి నేతలకు, కార్యకర్తలకు పొగాకు రామచంద్ర కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో 56 బీసీ కులాల కార్పొరేషన్ కోఆర్డినేటర్ ప్రవీణ్, నాయకులు శ్రీనివాసులు ముద్రగప్ప లక్ష్మీనారాయణ మాజీ ఎంపీపీ లు నాగముని, అంజలి రాప్తాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిగి ప్రభా కర్, జయరాం, దిలీప్ రెడ్డి, సంజీవరెడ్డి, వాల్మీకి నరేష్ పాల్గొన్నారు.



### 36వేల దొంగ ఓట్లు చేర్పించి

## గెలిచిన వ్యక్తి.. దొంగ.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి


- మరోసారి అలాంటి తప్పిదం జరగకూడదు.. ప్రతి ఓటుపై నిఘా ఉండాలి
- బీఎల్ఏలు రేపటి నుంచి డోర్ టూ డోర్ వెళ్లాలి
- అతి విశ్వాసం వద్దు.. విబేధాలను పక్కన పెట్టండి
- రాప్తాడు టీడీపీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత దిశానిర్దేశం




రాప్తాడు, జూలై 20, మనం న్యూస్ : గత ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో 36వేల దొంగ ఓట్లు ఎక్కించి.. ఆ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు చేశారు. ఇప్పుడు కూడా నకిలీ ఓట్లు చేర్పించి.. మరోసారి గెలవాలని చూస్తున్నారని.. ఈసారి దీనిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆమె అన్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇవాళ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బిఎల్ఏలు, నాయకులు పెద్దఎత్తున హాజర్యయారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్, మన టిడిపి యాప్, టెలిగ్రాం బాట్, ఓటర్ వెరిఫికేషన్ నందు క్లస్టర్, యూనిట్, బి.ఎల్.ఏ లకు ట్రైనర్లు బండారు మనోహర్ నాయుడు, వెంకట రమణ గార్లు సంపూర్ణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చూస్తున్నారని అన్నారు. ఇందుకోసం దొంగ ఓట్లు విచ్చలవిడిగా చేర్పించేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గత ఎన్నికల్లో శ్రీరామ్ బరిలో ఉన్న నేపథ్యంలో కచ్చితంగా మనదే విజయం అని కొందరు అతి విశ్వాసంతోనే ఉన్నారన్నారు. దానిని ఆసరాగా చేసుకుని ప్రకాష్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచారన్నారు. ఆ రోజు మనం డోర్ టూ డోర్ తిరిగి నకిలీ ఓట్లు ఏరివేసి ఉంటే ఈ రోజు పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు. కనీసం ఈసారైనా నాయకులంతా మేల్కొని బూత్ లెవర్ ఏజెంట్ల ద్వారా డోర్ టూ డోర్ సర్వే చేయాలని సూచించారు. రేపటి నుంచి ప్రభుత్వంలో బీఎల్ఓల ద్వారా వెరిఫికేషన్ చేస్తున్నారని.. దీనిపై అప్రమత్తంగా ఉండాలని సునీత సూచించారు. ఇప్పటికే ఏ డోర్ నెంబర్ లో ఎంత మంది ఉన్నారు. అందులో ఎవరైనా చనిపోయారా.. లేక వలస వెళ్లారా.. లేక కొత్తగా ఎవరైనా వచ్చారా అన్న వివారాలు మన దగ్గర ఉన్నాయన్నారు. వీటిన్నింటికి సంబంధించి పూర్తి మెటిరీయల్ మీకు అందజేస్తామని... దాని ద్వారా మీరు వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎక్కడ ఏ పొరుబాటు కనిపించినా వెంటనే బీఎల్ఓల దష్టికి తీసుకెళ్లాలని.. వారు వినకపోతే పై స్థాయి అధికారుల వద్దకు వెళ్లాలన్నారు. అవసరమైతే నేను కూడా మీ వెంట వస్తానని చెప్పారు. గతంలో లాగా అతి విశ్వాసం వద్దని.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై వ్యతిరేకత ఉంది కదా మనం గెలు స్తామనే భావన వద్దన్నారు. పూర్తిగా అప్రమత్తంగా ఉంటూ నెల రోజుల పాటు ఈకార్యక్రమం చేపట్టాలన్నారు. ఇప్పుడు పార్టీ కోసం కష్టపడిన వారిని కచ్చితంగా గుర్తుంచుకుంటామని..వారికి భవిష్యత్ లో సముచిత స్థానం కల్పిస్తామని సునీత హామీ ఇచ్చారు.

## మడకశిరలో టీడీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాల్సిందే

- కలసి పాటుపడితేనే మనుగడ సాధ్యం
- వర్గపోరుతో పార్టీ బజారుపాలు
- ఇరువర్గాల నాయకులతో చంద్రబాబు క్లాస్



మడకశిర, జూలై 20, మనం న్యూస్: వచ్చే ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గం టిడిపి గెలుపే ద్యేయంగా నాయకులు తమ వ్యక్తిగత కక్ష్యాలను పక్కన పెట్టి పార్టీ కోసం నాయకులు పని చేయాల్సిందిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అసమ్మతి వర్గం నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు టిడిపి పార్టీ వర్గాల ద్వారా తెల్సింది. ఇటీవలే మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జి మద్దనకుంట ఈరన్న,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో వారి వారి వర్గాలకు చెందిన పార్టీ శ్రేణులతో చంద్రబాబు వేరువేరుగా సమావేశమైన విషయం తెల్సిందే. తిప్పేస్వామి వర్గంతో బాబు క్లాస్ పూర్తి కాగా ఈరన్నతో బాబు మాట్లాడినప్పటికి అనివార్యకారణాలతో ఈరన్న వర్గం నాయకులతో సమావేశమై వారి సూచనలు సలహాలు వినేందుకు సమయం సరిపడక పోయిన విషయం తెల్సిందే. అయినప్పటికి వారితో కూడా రెపో మాపో బాబు సమావేశం కానున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా పార్టీ అధినేత చంద్రబాబును మరొక్కసారి ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ ప్రథమ ధర్మమని, అందుకోసం పార్టీ బలోపేతం కోసం తాను అందరితో కలసి పని చేసేందుకు సిద్ధమని ఇంచార్జి ఈరన్న ఇప్పటికే బహిరంగంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మడకశిరలో నెలకున్న ఈరన్న,తిప్పేస్వామిల మధ్య రోజు రోజుకు బలపడుతున్న వర్గాపోరుకు పార్టీ అధినేత చంద్రబాబు చెక్ పెట్టేనా? అంటూ పార్టీ శ్రేణులు చర్చించు కోవడం కన్పించింది. ఏదిఏమైనప్పటికి మడకశిర టిడిపిలో వర్గాపోరుకు తావులేకుండా వచ్చేఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే ద్యేయంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో కలసికట్టుగా పని చేయాల్సిందేనని పార్టీ అధిష్టానం ఆదేశాలు స్పష్టంగా, వినిపిస్తున్నట్లు సమాచారం.అయినను పార్టీ అధి ష్టానం ఆఖరి నిర్ణయం కోసం వేచి చూడాల్సిందేనని తెలుగు తమ్ముళ్లు గుసగుస లాడుకోవడం విశేషం.

## సహజీవనమే పాపకు శాపమా?

హిందూపురం రూరల్, జులై 20, మనం న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మండలం బసవేశ్వర కాలనీలో దారుణం చోటు చేసుకుంది. అభం శుభం ఎరుగని రెండో తరగతి విద్యార్థిని చంద్రిక (6) ఇంట్లో పాస్ పోసిందని ఆగ్రహానికి గురైన తల్లి తోపాటు సహజీవనం చేస్తున్న మరో వ్యక్తి ఇను పకడ్డితో అతి దారుణంగా వాతులు పెట్టారు. చెప్పడానికి వీలు లేని ప్రాంతంలో వాతలు పెట్టారు. పాప ఎవరితో చెప్పకుండా పాఠశాలకు వెళ్లి కూర్చోలేని స్థితిలో ఉండగా ఉపాధ్యాయులు గమనించి ఆరా తీశారు. గ్రామంలో ఈ ఘటన ఒక్కసారిగా దావణంలో వ్యాపించింది. రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘ స్థలానికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా బాధితురాలి తల్లి అమత భర్తను వదిలేసి మరో వ్యక్తితో సహజీవనం చేస్తోంది. కలిసి ఈ దారుణానికి ఓడి కట్టినట్లు పాప మాటల్లోనే తెలుస్తోంది. పోలీసులు ఐసిడిఎస్ వారికి సమాచారం ఇవ్వడంతో బాలికను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం బాధితురాలి తరపున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి దోషులు ఎవరన్నది సిఐ కృష్ణారెడ్డి నిర్ధారిస్తామన్నారు.



## పారదర్శకంగా ప్రభుత్వ పాలన

- జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖరరెడ్డి



వజ్రకరూరు/ఉరవకొండ, జులై 20, మనం న్యూస్: పారదర్శకంగా ప్రభుత్వ పాలన అందించేలా జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖరరెడ్డి హాజరయ్యారు. సర్పంచులు,అధికారులు ఇతర నాయకులతో కలిసి జగనన్న సురక్ష క్యాలెండరును ఆవిష్కరించారు. 448 మంది లబ్ధిదా రులకు 11 రకాల సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పదకొండు రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తారన్నారు. వాలంటీర్స్, సచి వాలయ సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ఏఏ సర్టిఫికెట్లు కావాలో వాటి వివరాలు సేకరించి, ఒక్క రూపాయి తీసుకో కుండా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామావత్ దేవి, సర్పంచులు తిరుపాల్ యాదవ్, కొర్ర శివాజీ నాయక్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చిదాంబరి, జరుట్లరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, నాయకులు హబీబ్, సుధాకర్, ఎంపీడీవో విజయ లలిత, తహసీల్దార్ అనిల్ కుమార్, గ్రామ కార్యదర్శి మురళి, వీఆర్వో ముత్యాలప్ప, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లుల, లబ్ధిదారులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన



హిందూపురం టౌన్, జూలై 20, మనం న్యూస్: ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ బుధవారం విజయవాడలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యాలయం వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించాలని ప్రయత్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఎక్కడకక్కడ ముందస్తు అరెస్టులు చేయడం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు ద్వారా ఈ పోరాటాన్ని ఆపలేరని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యా ప్తంగా పోరాటాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, నిహాల్, లిఖిత్, రాజు, వీరేష్, బాబా, రంగనాథ్ ,బాలాజీ ,నాగరాజు, గగన్ శ్రీధర్, చిదానంద, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# జోరువానలో గడప గడపకు ప్రజలు నీరాజనం







- గ్రామ సచివాలయం, గ్రామ వాలంటరీ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి మంత్రి గుమ్మనూరు జయరాం

హోళగుంద, జూలై 20, మనం న్యూస్ : హోలగుంద మండలం మార్లమడికి గ్రామంలో మంత్రి గుమ్మనూరు జయరాం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మార్లమడకి గ్రామంలో నూతన గ్రామ సచివాలయంను ప్రారంభించారు. అదేవిధంగా ప్రాధా న్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మంత్రి వర్యులు మాట్లాడుతూ గ్రామ సచివాలయం, గ్రామ వాలంటరీ ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి అని అన్నారు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే భాగ్యం గొప్పదన్నారు. ప్రజలు ఏదైనా సమస్యతో సచివాలయంకు వస్తే వారిని చిరునవ్వుతో ఆహ్వా నించి, వారి సమస్యను పూర్తిగా విని మన పరిధిలో ఆ సమస్య ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. ఒకవేళ మన పరిధిలో లేకపోతే ఓపికతో వారికి అర్థమయ్యేటట్టు వివరించాలన్నారు. ప్రాధాన్య భవనాలను నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలకు వివిధ సంక్షేమ పథకాలు మొత్తం 14కోట్ల 68 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. శీగుంద-మార్లమడికి తారురోడ్డు 2నెలల్లో పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు. అదేవిధంగా... మార్లమడికి,ముద్దటమాగి, నాగరకన్వి, వన్నూరు, వన్నూరు కొట్టాల గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్న సురక్ష పథకం పేదలకు ఒక వరం జగనన్న సురక్ష పథకం ఒక వరం లాంటిదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శీగుంద మండల కేంద్రంలో సచివాలయం 1 పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలందరికీ సంతప్త స్థాయిలో మేలు చేయాలనే దఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుకెళుతోంది. ఏ సంక్షేమ పథకమైనా, ధ్రువపత్రమైనా అందని అర్హులకు అండగా నిలిచే సేవా యజ్ఞాన్ని చేపట్టింది.'జగనన్న సురక్ష' అనే వినూత్న కార్యక్రమాన్ని ఈనెల ఒకటో తేదీ నుంచి విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు జనన, మరణ, కుల, ఆదాయ, సీసీఆర్సీ, రేషన్‌కార్డు విభజన వంటి 11 రకాల ధ్రువపత్రాలను జగనన్న సురక్ష గ్రామసభల ద్వారా అందిస్తున్నారు. ఫలితంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శీగుంద సచివాలయం 1%డి%2 పరిధిలోనే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ లు 1100 వారికి లబ్ధి చేకూరింది అన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదగా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు గారు,ఎంపీపీ తనయుడు ఈసా, వైస్ జడ్పీటీసీ ఛైర్మన్ బావ శేషాప్ప,గ్రామ సర్పంచ్ వెంకప్ప, వన్నూరు సర్పంచ్ నాగిరెడ్డి, సచివాలయం కన్వీనర్ చంద్రశేఖర్,మండల కో-కన్వీనర్ బీరప్ప, పలు ఎంపీటీసీ సభ్యులు, మార్లమడికి వెంకటేష్, ఎంపీడీఓ రాధ సచివాలయం సిబ్బంది,అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల హక్కులకై హలో మాదిగ చలో హైదరాబాద్





నందికొట్కూరు టౌన్, జూలై 20, (మనం న్యూస్) : వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు రెండో వారంలో జరిగే విశ్వరూప మహాసభకు మాదిగలను సన్నద్ధం చేయడానికి నియోజకవర్గాల వారీగా పర్యటన చేస్తూ మాదిగలు ఆత్మగౌరవ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం భరత్ కాంప్లెక్స్ నందు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ప్రేమ రాజు, విజ్జి మాదిగ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా నంద్యాల జిల్లా ఇన్చార్జి సుభాష్ చంద్రబోస్ మాదిగ, మరియు నంద్యాల జిల్లా ఎంఎస్పి కో కన్వీనర్ కోటా ప్రభాకర్ మాదిగలు హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు ఉప కులాలు 29 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పాలకులు మాదిగ ఉప కులాలను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారు. తప్ప వారి అభివద్ధికి పాటుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కేంద్రంలో ఉన్న బిజెపి గవర్నమెంట్ ఒత్తిడి తెచ్చి వర్షాకాల సమావేశాలలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని లేదంటే దేశ రెండవ రాజధానిగా పిలవబడుతున్న హైదరాబాద్ నగరాన్ని ముట్టడిస్తామనివారు తెలియజేశారు. ఆగస్టు రెండో వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు 31 పార్టీ, 44 మంది జాతీయ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిజెపి గవర్నమెంట్ తాడో పేడో తెలుసుకోవడానికి మాదిగల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వంద రోజుల్లోనే వర్గీకరణ చట్టబద్ధత కల్పి స్తామని మాదిగ ఉప కులాలను మోసం చేసిన బీజేపీ ప్రభుత్వం పైతిరుగుబాటుకు మాదిగలు ఉప కులాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులునాగరాజు, రాజు, శివ, నారాయణ, కత్తి ఓబులేసు, మండల నాయకులు నాగరాజు, ప్రసాదు, డాన్ శీను, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ ఛాంబర్‌లో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, జూలై 20, (మనం న్యూస్): ప్రభుత్వ ఉత్తర్వుల నెం.1233 లోని ఆదేశాల మేరకు నెలలో ప్రతి 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను ఈ నెల 21 వ తేదీ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వ హిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులతో ఈ నెల 21వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి తన ఛాంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోండి





- రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, జూలై 20, (మనం న్యూస్): పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ కోరారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, బిజెపి తరపున ఎం. గంగాధర్, సిపిఐ పార్టీ తరపున ఎన్ రంగనాయుడు, సిపిఐఎం ప్రతినిధి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున నరేంద్ర కుమార్, వైయస్సార్ సిపి పార్టీ తరపున అనిల్ అమతరాజ్, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21 వ తేదీ నుండి నెల రోజులపాటు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు, తొలగింపులు, స్త్రీ పురుష నిష్పత్తి, బోగస్ ఓట్లు ఒకే ఇంట్లో 10 ఓటర్లకు మించిన కుటుంబాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓ ను యూనిట్ గా తీసుకుని పారదర్శకంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో నమోదు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. సుమోటోగా ఓటర్లను తొలగించడం కానీ, చేర్చడం గానీ ఉండదని ప్రతి ప్రతి అంశాన్ని బిఎల్వోలు పరిశీలించి నమోదు చేస్తారన్నారు. ఓట్ల జాబితా సవరణపై ప్రతివారం రాజకీయ పార్టీలతో అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని ఈఆర్వో, ఏఈఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు. 18 నుండి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లోని మొత్తం ఓటర్లలో 2 శాతం తొలగింపులు కానీ, 4 శాతానికి మించి చేర్పులు గాని ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కర్నూలు టికెట్ విషయంలో చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు





కర్నూలు సిటీ, జూలై 20, (మనం న్యూస్): కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ విషయంలో అధినేత చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ చెప్పారు. విజయవాడలో పార్టీ నేతలతో కలిసి చంద్రబాబు నాయుడును కలిసినట్లు భరత్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి సమిష్టిగా కషి చేయాలని చంద్రబాబు నాయుడు చెప్పినట్లు భరత్ అన్నారు. ఇప్పటివరకు కర్నూలు నియోజకవర్గం ఇంచార్జిగా తానే ఉన్నానని.. వచ్చే ఎన్నికల్లో టిడిపి కర్నూలు నియోజక వర్గం అభ్యర్థిగా కూడా తానే పోటీ చేస్తానని ఈ విషయంలో చంద్రబాబు నేతలందరికీ క్లారిటీ ఇచ్చారని భరత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో, కలిసికట్టుగా పనిచేయాలని సూచించారన్నారు. ఇక కర్నూలు నియోజకవర్గంలో అన్ని కులమతాలతో పాటు అన్ని వర్గాలతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి నెల రోజుల్లోపు తనకు అందజేయాలని చంద్రబాబు సూచించారని భరత్ పేర్కొన్నారు. పార్టీ అప్పజెప్పిన ప్రతి పనిని బాధ్యతగా పూర్తి చేయాలని.. కార్యకర్తలు, నేతలు అందరూ ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని చంద్రబాబు సూచించారని టిజి భరత్ చెప్పారు. కర్నూల్లో తాము ఇంటింటికీ తిరిగి చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురించి అధినేతకు వివరించినట్లు భరత్ తెలిపారు. చంద్రబాబును కలిసిన వారిలో టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేంద్ర, పోతురాజు రవి, గున్నామార్క్, శ్రీనివాసమూర్తి ఉన్నారు.

## చెట్లతోనే జీవరాశులకు మనుగడ

ఆదోని, జులై 20, మనం న్యూస్ : భూమిపై జీవించే ప్రతి జీవికి చెట్ల ద్వారానే మొనగడ సాధ్యమవుతుందని ప్రభుత్వం ప్రతి ఏడాది మాదిరిగానే మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలో తిరుమల నగర్ పరమేశ్వరి కళ్యాణ మండపం సమీపాన అమత్ సరోవర్ దగ్గర ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 350 మొక్కలను డిడబ్ల్యూఎంఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, ఏపీడీ లోకేశ్వర్ చేతుల మీదుగా నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గీతా వాణి మాట్లాడుతూ నేటి మొక్కలే భావితరాలకు వక్షాలుగా మారితే ఎంతగానో మేలు చేసిన వారమవుతామని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. జీవరాశులకు అవసరమయ్యే శుద్ధమైన ఆక్సిజన్ విడుదలవుతుందని, పండ్లు పూలు కలప పలు విధాలుగా అవసరమాయితున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఏడాది ఒక్కొక్కరు ఒక్క మొక్కని నాటితే ఐదు సంవత్సరాలకే ఎంతగానో సుందరవణంగా తీర్చేదిద్దవచ్చని చెప్పుకొచ్చారు.మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రభుత్వం ఎంతగానో కషి చేస్తుందని, ప్రజలు ఆత్మ విమర్శ చేసుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్, మండగిరి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శేషిరెడ్డి,రజక సంఘం సభ్యులు,ద్వామ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## నోట్లో మూత్రం పోసి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

- 75ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళిత గిరిజనులకు రక్షణ కరువైనందుకు ప్రభుత్వాలు సిగ్గుపడాలి



గోనెగండ్ల, జూలై 20, (మనం న్యూస్): ప్రకాశం జిల్లాలో గిరిజనుడైన మోటు నవీన్ నోట్లో మూత్రం పోసి దాడికి పాల్పడిన దుండగులపై తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష విధించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ కరువైందని, ఈ మధ్యకాలంలో దళిత, గిరిజనులపై దాడులు, హత్యలు,అత్యాచారాలు, దౌర్జన్యాలు, అరాచకాలు రోజు రోజుకు పెరిగి పోయాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దీన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రకాశం జిల్లాలో గిరిజన యువకుడు మోటు నవీన్ నోట్లో మూత్రం పోస్తూ , దాడికి పాల్పడుతూ పైశాచిక ఆనందం పొందిన ముగ్గురు మానవ మగాలు అతి కిరాతకంగా దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి అమానుషంగా ముగ్గురు వ్యక్తులు తమ మూత్రాన్ని నోట్లో పోసి వీడియోల ద్వారా వైరల్ చేయడం చూస్తుంటే రాష్ట్రంలో దళిత,గిరిజనుల పరిస్థితి ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థమైందని ఆవేదన చెందారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిందని అన్నారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి స్పందించి, దుండగులను కఠినంగా శిక్ష విధించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో దళిత గిరిజన సంఘాలను కలుపుకొని ఆందోళనలు చేపట్టి మానవ మగాలకు శిక్షలు పడేంతవరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మారేష్, రంగన్న మునిస్వామి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనలో భాగస్వామ్యం కావాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి రమా



మంత్రాలయం, జూలై 20, మనం న్యూస్: ఓటర్ జాబితా ప్రక్షాళనలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి రమా కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుంచి ఆగస్టు 20 వ తేదీ వరకు నియోజకవర్గంలోని ఓటర్ జాబితాను పరిశీలించి బిఎల్వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి మతి చెందిన వారిని తొలగించాలని కోరారు. అలాగే 18 ఏళ్ల పైబడిన యువతి యువకులను జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పొప్పులను సరిదిద్దే దిశగా అడుగులు వేయాలన్నారు. రెండు పేర్లు ఉన్న వాటిలో ఒకటి తొలగించాలని ప్రస్తుతం ఉన్న ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే పార్టీల నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రాలయం తహసీల్దార్ చంద్రశేఖర్, కోసిగి తహసీల్దార్ రుద్రగౌడు, పెద్దకడబూరు తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ వైసిపి నాయకులు గ్రామ సర్పంచ్ భీమయ్య టిడిపి నాయకులు విజయరామిరెడ్డితో పాటు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

- మండల టీడీపీ నాయకులు




ప్యాపిలి, జూలై 20, మనం న్యూస్ : రానున్న రోజుల్లో టీడీపీదే గెలుపు అని, దీని కోసం ప్రతి నాయకులు,కార్యకర్తలు కష్టపడి పని చేయాలని టిడిపి నాయకులు అన్నారు. ప్యాపిలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు గండికోట రామ సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య అధ్యక్షతన గురువారం క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూతు ఇంచార్జీలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, సీనియర్ టిడిపి నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్, ధర్మవరం మన్నే పెద్ద నాగిరెడ్డి, రాంమోహన్ యాదవ్ , ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వర రెడ్డి , అంకిరెడ్డి , డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి , జలదుర్గం విష్ణు,ఖాజాపీర్ ,ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , క్లస్టర్ ఇంచార్జ్ శరఫ్ మధుసూదన్ , బంకు నాగేంద్ర , యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జులు ప్యాపిలి మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన కేశాలురెడ్డి, ఖాజావుశేన్

నంద్యాల, జూలై 20, (మనం న్యూస్) : భూమా నివాసం నందు 25 వార్డుకు చెందిన కేశాలురెడ్డి, ఖాజావుశేన్ వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన నంద్యాల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి భూమా బ్రహ్మానంద రెడ్డి, ఈ కార్యక్రమంలో 24వ వార్డ్ ఇంచార్జి చలపతి, సునీల్, నబిరసూల్, హరి పాల్గొనడం జరిగింది.

## మోటార్ బైక్‌ను ఢీ కొట్టిన ఫిష్ ఆంధ్ర వాహనం

- ఒకరికి రక్త గాయాలు. ఇద్దరికీ తీవ్ర గాయాలు



రుద్రవరం, జులై 20, మనం న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పెద్దరాజా చెరువులోని నూతన గుడి నిర్మాణంలో ఉన్న గంగమ్మ గుడి వద్ద ఫిష్ ఆంధ్ర వాహనం మోటార్ బైకును ఢీ కొట్టిన సంఘటనలో ఒకరికి రక్త గాయాలు కాగా ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం గ్రామసులు తెలిపిన వివరాల మేరకు పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన సత్యబాబు అనే వ్యక్తి పెండ్లి పనుల నిమిత్తం రుద్రవరం వచ్చి తిరిగి పెద్ద కంబలూరు గ్రామానికి వెళుతుండగా రుద్రవరం గ్రామానికి చెందిన ఫిష్ ఆంధ్ర వాహనంలో సిమెంట్ బస్తాలను వేసుకొని పెద్దరాజు చెరువులో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ గుడి నిర్మాణ ప్రాంతంలో సిమెంటు బస్తాలను దించి వస్తుండగా పెద్ద కంబలూరు గ్రామానికి వెళుతున్న సత్యబాబు అతని కుమార్తె కుమారుడిని బైక్ పై తీసుకొని వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఫిష్ ఆంధ్ర వాహనం ఢీకొట్టడంతో సత్య బాబుకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయన్నారు. అతనితోపాటు బైకుపై వెళుతున్న తన కూతురికి కుమారునికి గాయాలు అయ్యాయి అన్నారు. ఇదే విషయాన్ని బాధితుడు సత్యబాబు రుద్రవరం పోలీసులను ఆశ్రయించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## అంధ విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ



నంద్యాల ప్రతినిధి, జులై 20, మనం న్యూస్ : నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవి కాంత్ బాబు ఆధ్వర్యంలో జీవన జ్యోతి అంధుల పాఠశాల విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష, జంగం పరమేశయ్య, పసుపుల నాగ సుబ్బరాయుడు, డాక్టర్ సత్తిబాబు, టి. విజయ, జి. సునీతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకరరెడ్డి ప్రధాన, కార్యదర్శి ఎస్. నాగరాజు ,కోశాధికారి యం. నాగరాజు పాల్గొన్నారు.భాను సొసైటీ అధ్యక్షులు ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తే విసతంగా అనేక సేవ కార్యక్రమాలు చేయడానికి భాను సొసైటీ ముందు ఉంటుంది అని అన్నారు.భాను సొసైటీ సభ్యులు ధనాల సుమ, ధనాల శ్వేత, సుమంజాలి, టి. వి. రంగయ్య, టి. సుశీల తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి ఢీకొని బీహార్ వాసి మృతి



ఓర్వకల్లు, జులై 20, (మనం న్యూస్): జెసిబి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తి మతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని గుమ్మితం తండా సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు బీహార్ రాష్ట్రం వెస్ట్ చంపారన్ జిల్లాకు చెందిన బునిలాల్ మహతో కుమారుడు సురేందర్ మహతో(43) బతుకు తెరువు కోసం మండల పరిధిలోని పవర్ ప్రాజెక్టు వద్ద పనులు చేసుకునేందుకు వచ్చాడు. గుమ్మితం తండా వద్ద రాత్రి రోడ్డు పనులు చేస్తుండగా ఏపీ21బిఎం7456 నెంబర్ జెసిబి డ్రైవర్ అజాగ్రత్తగా ఆపరేట్ చేయడంతో జెసిబి బకెట్ సురేందర్ మహతో తలకు బలంగా తగిలి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మతి చెందాడు. మతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. గురువారం మతుని పినతండ్రి బల్లి మహతో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారెడ్డి పేర్కొన్నారు.

## 2024 ఎన్నికల్లో కచ్చితంగా టిడిపిదే విజయం

- టిడిపి నాయకులు ధర్మారం పెద్ద నాగిరెడ్డి



ప్యాపిలి, జులై 20, మనం న్యూస్ : 2024 ఎన్నికల్లో కచ్చితంగా టిడిపి విజయం సాధిస్తుందని డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డిని గెలిపించుకుందామని టిడిపి నాయకులు ధర్మారం పెద్ద నాగిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో తొమ్మిదవ వార్డులో ఇంటిం టికి వెళ్లి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగడుతూనే టిడిపి అధికారంలోకి వస్తే ఎలాంటి పథకాలు, అభివద్ధి కార్యక్రమా లు చేపడతామో ప్రజలకి వివరించారు. మిని మ్యానిఫెస్ట్ కరపత్రాలను పంచారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఈ రాఘవేంద్ర, చిన్న సుంకయ్య, ఎర్రగుంట పల్లె వెంకటేశ్వర్ రెడ్డి,అంకిరెడ్డి, రామ్మోహన్ యాదవ్, నాగేంద్ర, సుదర్శన్, ఖాజా పీర్, మల్లికార్జున, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన పార్లమెంటు..

న్యూఢిల్లీ, జులై 20 : పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే మణిపుర్ అంశం ఉభయసభలను కుదిపేసింది. ఆ రాష్ట్రంలో అల్లర్లు, తాజా ఘటనలపై చర్చించాలని విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో రెండుసార్లు స్వల్ప వ్యవధి వాయిదా వేసినప్పటికీ.. సభ్యులు మళ్లీ ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ వాయిదా అనంతరం రాజ్యసభాపక్ష నేత పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. వారి ప్రవర్తన చూస్తుంటే సభ సజావుగా నడవకూడదమే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. మణిపుర్ సంఘటనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ కాంగ్రెస్తోపాటు ప్రతిపక్ష పార్టీలు సభా కార్యకలాపాలను అడ్డుకున్నాయని అన్నారు. మరోవైపు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. మధ్యాహ్నం 2గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే.. 'మణిపుర్-మణిపుర్, మణిపుర్-కాలిపోతోంది' అంటూ ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేశాయి. స్పీకర్ ఎంత చెప్పినా సభ్యులు శాంతించకపోవడంతో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. మణిపుర్ అంశంపై ఇరు సభల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయం స్పష్టం చేసిందన్నారు. చర్చలు ప్రారంభమైన తర్వాత దీనిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తి వివరణ ఇస్తారని అన్నారు. ఈ చర్చకు సంబంధించిన సమయాన్ని స్పీకర్ నిర్ణయిస్తారని ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం ప్రారంభం కాగా.. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు సమావేశమయ్యాయి. ఇటీవల మృతిచెందిన సభ్యులకు సంతాపం ప్రకటించాయి. అనంతరం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి మొదలవ్వగా.. మణిపుర్ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో మళ్లీ రెండు గంటలకు వాయిదా పడ్డాయి. తిరిగి ప్రారంభమైనప్పటికీ.. మణిపుర్ అంశంపై ప్రతిపక్ష పార్టీలు వెనక్కి తగ్గకపోవడంతో రెండు సభలూ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

### ఇది దేశానికే సిగ్గుచేటు: ప్రధాని మోదీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మణిపుర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన దేశానికి సిగ్గుచేటని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని తెలిపారు. 'మణిపుర్లో ఇద్దరు మహిళలపై అమానవీయ ప్రవర్తన నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన 140 కోట్ల మంది భారతీయులను సిగ్గుపడేలా చేసింది. ఆ మణిపుర్ కుమార్తెలకు జరిగిన అన్యాయాన్ని ఎన్నటికీ క్షమించలేం. మహిళల భద్రత విషయంలో రాజీపడబోం. నిందితులను విడిచిపెట్టబోమని భారత ప్రజలకు భరోసా ఇస్తున్నా. ఈ ఘటనపై రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. నిందితులను శిక్షించేందుకు చట్టం పూర్తి శక్తితో పనిచేస్తుంది'' అని మోదీ తెలిపారు. మణిపుర్లో పోరుబాట పట్టిన వర్గానికి చెందిన ఇద్దరు మహిళలపై కొందరు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించి, వారిని నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. మే 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతరం పార్లమెంట్ సమావేశాల గురించి మాట్లాడుతూ.. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభ్యులంతా సహకరించాలన్నారు. 'అన్ని అంశాలపై పార్లమెంట్లో చర్చలు జరగాలని కోరుకుంటున్నాం. ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించేందుకు తగిన సమయం దొరుకుతుంది. ప్రతి అంశాన్ని చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ సమావేశాల్లో ప్రజలకు ఉపయోగపడే పలు బిల్లులు తెస్తున్నాం. ముఖ్యమైన బిల్లులపై చర్చించేందుకు ఈ సమయం వినియోగించుకోవాలి' అని మోదీ విపక్షాలకు పిలుపునిచ్చారు.

## దోషులను వదిలిపెట్టం

రెండున్నర నెలల నుంచి హింసాత్మక సంఘటనలు జరుగుతున్న మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన దారుణ సంఘటనపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆవేదన, బాధను వ్యక్తం చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించిన ఈ సంఘటన దేశానికి అవమానకరమని, దోషులను వదిలిపెట్టేది లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ సంఘటనపై సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. రాజ్యాంగాన్ని తూలనాడే ఈ ఘటనపై సత్వరమే చర్యలు చేపట్టకపోతే తాము రంగంలోకి దిగుతామని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ హెచ్చరించారు. ఈ సంఘటనలో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ ప్రకటించారు. ఈ దారుణానికి బాధ్యులైనవారిని వదిలిపెట్టేది లేదని, మరణ శిక్ష విధించేందుకు సైతం వెనుకాడేది లేదని తెలిపారు. మెయిటీలు, కుకీల మధ్య ఘర్షణలు ప్రారంభమైన రోజు నుంచి మణిపూర్‌లో ఇంటర్నెట్ సేవలను నిలిపి వేశారు. ఇద్దరు కుకీ మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించినట్లు కనిపిస్తున్న ఓ వీడియో బుధవారం బయటపడటంతో అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసాయి. మణిపూర్ పరిస్థితిపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. టీఎంసీ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ విడుదల చేసిన ఓ వీడియో సందేశంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ పరిస్థితిపై మాట్లాడకపోతే, పార్లమెంటులో అంతరాయాలకు ఆయనే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. 'మన్ కీ బాత్ ఇక చాలునని, మణిపూర్ గురించి మాట్లాడవలసిన సమయం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇచ్చిన ట్వీట్‌లో, పార్లమెంటులో మణిపూర్ అంశాన్ని లేవనెత్తుతామని చెప్పారు. తాము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ప్రధాని మోదీ మణిపూర్ అల్లర్లపై మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. మోదీకి ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేయడానికి సమయం ఉంది కానీ, మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. బీజేపీ డెమొక్రసీని మొబొక్రసీగా మార్చిందని మండిపడ్డారు. మణిపూర్‌లో మానవత్వం చచ్చిపోయిందన్నారు. నరేంద్ర మోదీ గారూ, మీ మౌనాన్ని ఇండియా ఎన్నటికీ క్షమించదని హెచ్చరిం చారు. కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించిన దారుణ సంఘటనను సుప్రీంకోర్టు స్వీయ విచారణకు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనంజయ వై చంద్రచూడ్ ఈ దారుణంపై స్పందిస్తూ, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. మతపరమైన ఘర్షణలు చెలరేగే ప్రాంతంలో మహిళలను సాధనంగా ఉపయోగించుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేయడం రాజ్యాంగాన్ని తూలనాడటమేనన్నారు. సామాజిక మాధ్యమాల్లో బయటపడిన వీడియోలు తనను తీవ్రంగా కలచి వేశాయన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే, తాము చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.


మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ ఇచ్చిన ట్వీట్‌లో, సమాజంలో ఇటువంటి అమానుష చర్యలకు ఎంతమాత్రం చోటు లేదన్నారు. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించిన సంఘటనలో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా బయటపడిన వీడియోలో మనసును కలచివేసే దృశ్యాలు కనిపించాయన్నారు. అత్యంత అగౌరవప్రదమైన, అమానుష చర్యలకు గురైన బాధిత మహిళలకు సంఘీభావం తెలిపారు. ఈ వీడియో బయటపడిన వెంటనే మణిపూర్ పోలీసులు తక్షణ చర్యలు ప్రారంభించారని, గురువారం ఉదయం ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఈ సంఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరుపుతున్నామని, దోషులందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దోషులకు మరణ శిక్ష విధించే అంశాన్నికూడా పరిశీలిస్తామన్నారు. ఇదిలావుండగా, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని బిరేన్ సింగ్‌ను ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మణిపూర్ ఘటనను స్వతంత్ర ఎంపీ నవనీత్ రాణా ఖండించారు. మహిళలను అగౌరవపరచేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని దేశంలోని మహిళలు, పార్లమెంటులోని మహిళలు ప్రధాని మోదీని కోరుతున్నట్లు తెలిపారు. మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేయాలని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన దారుణ సంఘటనపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలన్నారు. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ, మణిపూర్ పరిస్థితి గురించి సభలో చర్చించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ కోరారని చెప్పారు. ఆమె ఆరోగ్యం గురించి మోదీ అడిగి తెలుసుకున్నపుడు ఆమె ఆయన ముందు ఈ డిమాండ్ పెట్టారని తెలిపారు. మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఆరోపించారు. ఆ రాష్ట్రంలో అంతర్యుద్ధం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించినట్లు ఓ పాత వీడియో బయటపడిన నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, భారత్‌ను బీజేపీ ఇలా దిగజార్చిందని వ్యాఖ్యానించారు. మహువా మొయిత్రా ఇచ్చిన ట్వీట్‌లో, మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని, ఆ రాష్ట్రంలో యుద్ధ నేరాలు కనిపిస్తున్నాయని అన్నారు. మన దేశంలో ఇలా జరుగుతోందని మండిపడ్డారు. బీజేపీ భారత దేశాన్ని ఈ స్థాయికి దిగజార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎంసీ రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే ఇచ్చిన ట్వీట్‌లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వం, మార్గదర్శకత్వంలో బీజేపీ నిర్వహిస్తున్న జాతి నిర్మూలన ఇది అని ఆరోపించారు. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అమానుష సంఘటన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిందితుడిని అరెస్ట్ చేశాం : సీఎం బిరేన్ సింగ్

ఇంఫాల్, జులై 20 : మణిపూర్ అల్లర్లకు సంబంధించి ఓ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి.. ఆపై సామాఊహిక అత్యాచారం చేసి చంపిన ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో బహిర్గతం అయ్యింది. ఈ నేరానికి పాల్పడ్డ వారికి బహిరంగ ఉరి వేస్తామని సీఎం ప్రకటించారు. ఘటనపై చర్చకు పార్లమెంటులో విపక్షం పట్టుబట్టింది. మణిపూర్‌లో రెండు తెగల మధ్య చాన్నాళ్ల నుంచి ఘర్షణాత్మక వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. అయితే రెండు నెలల క్రితం ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించారు. ఆ ఘటనకు చెందిన వీడియో ఒకటి తాజాగా వైరల్ అయ్యింది. ఆ మహిళల్ని నగ్నంగా పరేడ్ చేయించిన వ్యక్తిని అరెస్టు చేశారు. అతన్ని 32 ఏళ్ల హీరాదాస్‌గా గుర్తించారు. అతనిది తౌబాల్ జిల్లాగా గుర్తించారు. మణిపూర్‌లోని కంగ్‌పోక్పి జిల్లాలో మే 4వ తేదీన ఈ ఘటన జరిగింది. అయితే బుధవారం ఆ వీడియో మరోసారి వైరల్ అయ్యింది. ఆ వీడియోపై ఆ రాష్ట్ర సీఎం బీరేన్ సింగ్ స్పందించారు. నిందితులకు మరణదండన ఉంటుందన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేశారు. కిడ్నాప్, గ్యాంగ్‌రేప్, మర్డర్ కింద కేసు బుక్ చేశారు. నిందితుడిని అరెస్టు చేసేందుకు పోలీసులు 12 బృందాలుగా అన్వేషించారు. మహిళల్ని నగ్నంగా పరేడ్ చేయించిన ఘటనను సుమోటోగా తీసుకుని దర్యాప్తు చేపట్టామని, గురువారం ఉదయం ఒకర్ని అరెస్టు చేసినట్లు సీఎం బీరేన్ సింగ్ తెలిపారు. సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని, నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇలాంటి ఘటనలకు సమాజంలో చోటులేదన్నారు. కుకీ తెగను చెందిన మహిళల్ని.. మైటేయి తెగకు చెందిన వ్యక్తులు నగ్నంగా ఊరేగించారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వెలుగుచూడటం కలకలం రేపింది. ఈ ఘటన తీవ్ర దుమారం రేపడంతో గురువారం ఉదయం ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ వీడియో ఆధారంగా సుప్రీంకోర్టు సమోటోగా ఈ ఘటనను పరిగణనలోకి తీసుకుంది. ఇక మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు చేపడతామని మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ స్పష్టం చేశారు. ఈ ఘటన పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులను విడిచిపెట్టబోమని వారిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. మణిపూర్‌లో కుకిజోమి వర్గానికి చెందిన ఇద్దరు మహిళలను కొందరు నగ్నంగా తీసుకువెళుతున్న ఈ వీడియో సోషల్ మీడియాలో బుధవారం వెలుగుచూసింది. రెండు నెలల కిందట జరిగిన ఈ ఘటనలో మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపై పలువురు వ్యక్తులు సామూహిక లైంగిక దాడికి పాల్పడినట్టు వెల్లడైంది. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన మే 4న జరిగిందని, బాధితురాలిలో ఒకరు 19 ఏండ్ల యువతి అని పోలీస్ వర్గాలు తెలిపాయి. మణిపూర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా పరేడ్ చేయించిన ఘటనపై మాజీ సీజేఐ, రాజ్యసభ ఎంపీ రంజన్ గగోయ్ స్పందించారు. ఆ ఘటన చాలా బాధాకరమని, అది దురదృష్టకర సంఘటన అని ఆయన అన్నారు. వర్షాకాల సమావేశాల ప్రారంభం నేపథ్యంలో ఆయన పార్లమెంట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మణిపూర్ ఘటనపై కామెంట్ చేయాల్సింది ఏమీలేదన్నారు. జాతీయ మహిళా కమీషన్ కూడా మణిపూర్ ఘటనను ఖండించింది. నగ్నంగా పరేడ్ చేయించిన ఘటనను సుమోటోగా స్వీకరిస్తున్నట్లు చెప్పింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మణిపూర్ డీజీపీని కోరినట్లు జాతీయ మహిళా కమిషన్ పేర్కొన్నది. ఈ ఘటనకు చెందిన ఓ ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారని ఎన్‌సీడబ్ల్యూ చీఫ్ రేఖా శర్మ తెలిపారు.

# రూ.8 లక్షలు విలువైన కార్లు రికవరీ

- జల్సాలకు అలవాటు పడి కార్లు బాడిగకు తీసుకుని తాకట్టు పెట్టిన వ్యక్తి అరెస్టు
- ముద్దాయి వద్ద నుండి 8 కారుల స్వాధీనం
- సీజ్ చేసిన కార్ల విలువ సుమారు 60 లక్షలు
- కేసును ఛేదించిన నందికొట్కూరు అర్బన్ పోలీసులను అభినందించిన డిఎస్‌పి శ్రీనివాసరావు






నందికొట్కూరు ప్రతినిధి, జులై 20, (మనం న్యూస్) : జల్సాలకు పాల్పడే కార్లను బడుగకు తీసుకుంటున్నాననే పేరుతో ముద్దాయి జావేద్ కార్ల ఓనర్ల దగ్గర బడుగకు తీసుకొని మోసం చేశారని ఆ కార్లను కర్నూలు, ఎమ్మిగనూరు పట్టణంలో తాకట్టు పెట్టి ఓనర్లను మోసం చేసి జల్సాలకు పాల్పడే వాడని ఆత్మకూరు డిఎస్పి ఏ శ్రీనివాసరావు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎస్ పి రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం విలేకరుల సమావే శాన్ని ఆత్మకూరు డి ఎస్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణానికి చెందిన, అలంపల్లి గోపాల్ శెట్టి పిర్యాదు మేరకు కేసు ఈ నెల 16 న కేసు నమోదు చేసి విచారణ అర్బన్ సి ఐ ఓ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో ఈ విచారణలో, సయ్యద్ జావీద్ బాష , వయస్సు 23 సంవత్సరములు, తండ్రి సయ్యద్ బాష, స్వంత వూరు వెంకటాపురం గ్రామం, ఆత్మకూర్ మండలం, ప్రస్తుతం తాలూకా ఆఫీసు రోడ్, ముద్దాయి జావీదు నందికొట్కూర్‌లో కార్ ఓనర్ల వద్ద కార్‌లు అద్దెకు తీసుకొని వాటిని కర్నూల్‌గాని ఇతర చోట గాని కుదువ పెట్టి ఆ డబ్బులతో కర్నూల్‌లో తన స్నేహితుల వద్ద ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడి గెలిచిన డబ్బులతో ఆ కార్ లను విడిపిద్దామని అనుకోని గత సంవత్సరం అనగా 2022 వ సంవత్సరం డిసెంబర్ నెల లో నందికొట్కూర్‌కు చెందిన పఠాన్ మహమ్మద్ ఖాన్ కారు మొదట అద్దెకు తీసుకొని కర్నూల్‌లో తన తెలిసిన వాళ్ళ దగ్గర కార్లు తనవే అని చెప్పి వారిని మోసగించి కార్లు ఒకరికి తెలియకుండా ఒకరికి కుదువ పెట్టి వారి వద్ద సుమారు 15 లక్షల రూపాయలు తీసుకొని తన జల్సాలకు మరియు ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ ఆడి, కార్లు బాడుగకు ఇచ్చిన వారిని నమ్మించడానికి వారికి కొన్ని రోజులు బాడుగ ఇస్తూ ఉండి తరువాత వారికి బాడుగ ఇవ్వకుండా వాళ్ళు ఫోన్ చేస్తే గత కొద్ది రోజుల నుండి తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. కుదువ పెట్టిన కార్ల వివరములు : అల్లంపల్లి గోపాల్ శెట్టి మహీంద్రా మార్జ్ ఏ పి 39 బి ఈ 3500, పఠాన్ మహమ్మద్ ఖాన్ స్విఫ్ట్ డిజాయిర్ కార్ నెంబర్ ఏ పి 26 టీ 5275, వీర గోవిందు కార్ నెంబర్ ఏ పి 04 ఏ ఏ 6786 మహీంద్రా క్సయిలో, వీర గోవిందు కార్ నెంబర్ ఏ పి 09 బి జడ్ 1415 స్విఫ్ట్ వి డి ఐ, ఎల్లారెడ్డి స్విఫ్ట్ డిజాయిర్, కార్ నెంబర్ ఏ పి 21 ఏ యూ 2259, మల్లికార్జున స్విఫ్ట్ డిజాయిర్, కార్ నెంబర్ ఏ పి 16 ఎఫ్ డి 0192, గోవర్ధన రెడ్డి స్విఫ్ట్ డిజాయిర్ కార్ నెంబర్ ఏ పి16 ఎఫ్ ఎఫ్ 2391, చింత ఉదయ్ మహీంద్రా క్సీలో కే ఏ 01 ఎం ఎస్ 7791 రికవరీ చేసిన ఈ ఎనిమిది కార్లను నంద్యాల జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నందికొట్కూర్ టౌన్ ఓ. విజయ భాస్కర్ వారి సిబ్బంది సహాయంతో బుధవారం ఉదయం 7 గంటలకు ముద్దాయిని నంది కొట్కూర్ టౌన్ ఉరిబయట కర్నూల్ రోడ్ లో ఉన్న మార్కెట్ యార్డ్ వద్ద అతనిని అరెస్టు చేసి అతను తాకట్టు పెట్టిన వారి వద్ద నుండి పై కార్లను స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సీజ్ చేసిన కార్ల విలువ సు మారు 60 లక్షలు ఉంటుంది. ఈ కేసును చేదించడంలో ముఖ్య పాత్ర పోషించిన అర్బన్ సి ఐ విజయ భాస్కర్, ఎస్ ఐ ఎన్ వి రమణ, హెడ్ కానిస్టేబుల్ బి.వి. రమణ కానిస్టేబుల్స్ చెన్నయ్య, నాగార్జున, పు రుషోత్తమ్ రెడ్డి, శివ, రె గార్డ్ పరశురామ్ లను ఆత్మకూరు డిఎస్పి అభినందించారు.

# 18 ఏండ్లకే రిటైర్‌మెంట్..

## పాక్ క్రికెటర్ సంచలన నిర్ణయం వెనుక విస్తుగొలిపే నిజం



పాకిస్థాన్ మహిళా జట్టు సభ్యురాలు అయేషా నసీమ్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. 18 ఏండ్ల వయసులోనే ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించింది. దేశ విదేశాల్లో ఈ వయసులోనే తమని తాము నిరూపించు కునేందుకు ఎక్కువ మంది తహతహలాడు తుంటే.. అయేషా మాత్రం భిన్నమైన నిర్ణయంతో అందర్నీ ఆశ్చర్యపరిచింది. చిన్న వయసులోనే ఆటకు వీడ్కోలు పలకడానికి ఆమె చెప్పిన కారణం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. 'ఇస్లాం మత ఆచారాలను తూచా తప్పకుండా పాటించాల నుకుంటున్నా. అందుకే క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా' అని అయేషా వెల్లడించింది. అంతర్జాతీయ ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా దళాలు తుదు ముట్టించిన అబోటాబాద్‌లో 2004లో ఆమె జన్మించింది. 15 ఏండ్ల వయసులోనే నిలక డైన ఆటతీరుతో ఆకట్టుకొని జాతీయ జట్టులో చోటు దక్కించుకుంది. 2021లో వెస్టిండీస్తో పోరులో వన్డే అరంగేట్రం చేసిన అయేషా ఈ ఏడాది ఆస్ట్రేలియాతో తన చివరి మ్యాచ్ ఆడింది. ఇక పొట్టి ఫార్మాట్లో అంతకుముందు ఏడాది (2020) థాయ్‌లాండ్‌పై తొలి మ్యాచ్ ఆడింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15న ఐర్లాండ్తో చివరి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడింది. 4 వన్డేలు, 30 టీ20 మ్యాచ్లు ఆడిన అయేషా.. వన్డేల్లో 33 పరుగులు, పొట్టి ఫార్మాట్లో 369 రన్స్ చేసింది. మహిళల టీ20 ప్రపంచకప్లో సైతం ఆమె ఆడింది.

## క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడీ..

### వెనుదిరిగిన ప్రణయ్, రజావత్

కొరియా ఓపెన్ సూపర్ 500 టోర్న మెంట్‌లో గురువారం భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత స్టార్ డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి ద్వయం క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. మరోవైపు.. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్, ప్రియాంశు రజావత్ పోరాటం ముగిసింది. వీళ్లిద్దరూ రెండో రౌండ్‌లోనే అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. సాత్విక్ - చిరాగ్ చైనాకు చెందిన హీ జిటింగ్, జో హోడాంగ్‌ను చిత్తు చేశారు. 43 నిమిషాల పోరులో 21-17, 21-15తో గెలుపొందారు. వీళ్లు సెమీస్ పోరులో జపాన్‌కు చెందిన ఐదోసీడ్ తరుకో హోకి, యుగో కొబయషితోతలపడనున్నారు.



## వందో టెస్టులో టీమిండియా ఫస్ట్ బ్యాటింగ్..

### ఆరంగేట్రం చేసిన ఐపీఎల్ స్టార్



భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య వందో టెస్టు మొదలైంది. ట్రినిడాడ్ క్వీన్స్ పార్క్ ఓవల్ వేదికగా జరుగుతున్నఈ టెస్టులో టాస్ గెలిచిన విండీస్ కెప్టెన్ క్రెగ్ బ్రాత్వైట్ బౌలింగ్ తీసుకున్నాడు. పిచ్ స్లోగా ఉంటుందనే ఉద్దేశంతో భారత జట్టును బ్యాటింగ్కు ఆహ్వానించాడు. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి ఇది 500వ అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్తో ఐపీఎల్ స్టార్ ముకేశ్ కుమార్ టెస్టుల్లో ఆరంగేట్రం చేయనున్నాడు. విండీస్ తరఫున కిర్క్ మెకెంజీకి కూడా ఇదే మొదటి మ్యాచ్. 7:30కి మ్యాచ్ మొదలవ్వనుంది. ఇరుజట్ల తుది జట్టు వివరాలివి..భారత జట్టు : యశస్వీ జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్మ న్ గిల్, విరాట్ కోహ్లీ, అజింక్యా రహానే, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, అశ్విన్, జయదేవ్ ఉనాద్కాట్, ముకేశ్ కుమార్, సిరాజ్. వెస్టిండీస్ జట్టు : క్రెగ్ బ్రాత్వైట్(కెప్టెన్), తంగనరైన్ చందర్పాల్, కిర్క్ మెకంజీ, జెర్మేన్ బ్లాక్వుడ్, అలిక్ అథనజే, జోషువా డ సిల్వా(వికెట్ కీపర్), జేసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కీమర్ రోచ్, జొమెల్ వార్రికన్, షనాన్ గాబ్రియెల్.దేశవాళీలో బెంగాల్ బౌలర్ ముకేశ్ కుమార్ సత్తా చాటాడు. దాంతో, పదహారో సీజన్మినీ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్అతడిని రూ.5 కోట్లకు కొనుగోలు చేసింది.

## ఈతరం క్రికెటర్లను చూసి నేర్చుకుంటున్నా..

### వాళ్లలో నచ్చేది అదే..!




భారత జట్టు ఓపెనర్ శిఖర్ ధావన్ క్రికెట్‌లో వచ్చిన మార్పులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈతరం కుర్రాళ్లు ఆటను పూర్తిగా ఆస్వాదిస్తున్నారని, వైవిధ్యమైన షాట్లను పరిచయం చేస్తున్నారని అన్నాడు. అంతేకాదు వాళ్లను చూసి తాను స్ఫూర్తి పొందుతున్నానని గబ్బర్ చెప్పాడు. 'క్రికెట్‌లో వస్తున్న మార్పులను చూస్తుంటే సంతోషంగా ఉంది. జీవింతంలో నిరంతరం జరిగే ప్రక్రియ మార్పు ఒక్కటే. కాలానికి తగ్గట్టు మారిపోవాలి. కొత్త కొత్త వ్యూహాలు, సరికొత్త షాట్లతో అలరిస్తున్న ఆటగాళ్లను చూడడం ఎంతో బాగుంది. మేము చాలా కాలం నుంచి ఆడుతున్నాం. అయితే.. ఈతరం క్రికెటర్లను చూసి స్ఫూర్తి పొందుతున్నాం. అంతేకాదు యంగ్స్టర్స్ ఆడుతున్న కొత్త షాట్లను ప్రయత్నిస్తున్నాం' అని ధావన్ తెలిపాడు. ఈ సందర్భంగా ఈ డాషింగ్ ఓపెనర్ సూర్యకుమార్ యాదవ్ గురించి ప్రస్తావించాడు. 'ఒకరోజు నేను సూర్యను 'ఆ సిక్స్ ఎలా కొట్టావు?' అని అడిగాను. అందుకు అతను నవ్వి.. 'ఏముంది.. కొంచెం వంగి బంతిని స్టాండ్స్‌లోకి పంపాను' అని చెప్పాడు. దాంతో, సరే.. నేను కూడా నెట్స్‌లో ఆ షాట్ కొట్టడానికి ప్రయత్నిస్తా అని అన్నాను. ఎందుకంటే..? నెట్ ప్రాక్టీస్ కోసం ఎంతో లగేజ్ తీసుకెళ్తాం. అప్పుడు సూర్యలా సిక్స్ కొట్టడం ఈజీ అవుతుంది అని ధావన్ చెప్పుకొచ్చాడు. ఈకాలం క్రికెటర్ల ఆలోచనా విధానంలో వస్తున్న మార్పులను ధావన్ ఇలా వివరించాడు. 'అప్పట్లో మా కోచ్‌లు భారీ షాట్లు ఆడకూడదని, బంతిని గాల్లోకి లేపొద్దని చెప్పేవారు. దాంతో, మేమంతా అదే ఆలోచనతో బ్యాటింగ్ చేసేవాళ్లం. కానీ, ఇప్పుడు జట్టులోకి వస్తున్న వాళ్లు అలా కాదు. క్రీజులోకి రావడమే ఆలస్యం.. తమ స్టయిల్లో చెలరేగిపోతున్నారు. వాళ్లలో నచ్చేది ఏంటంటే..? అసలు భయం లేకుండా ఆడుతున్నారు' అని ధావన్ వెల్లడించాడు.

### కుర్రాళ్ల రాకతో పోటీ..

టీమిండియా గొప్ప ఓపెనర్లలో ఒకడైన ధావన్ ఈమధ్య తరచూ విఫలమవుతున్నాడు. దానికి తోడూ శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, యశస్వీ జైస్వాల్ వంటి కుర్రాళ్ల రాకతో ఓపెనింగ్ స్థానానికి గట్టి పోటీ ఉంది. దాంతో, జట్టులోకి తిరిగి రావడం అతడికి కష్టంగా మారింది. అయితే.. పదహారో సీజన్ ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా గబ్బర్ అదరగొట్టాడు. అద్భుత ఇన్నింగ్స్‌లతో జట్టును ముందుండి నడిపించాడు. దాంతో, వెస్టిండీస్ పర్యటనతో మళ్లీ టీమిండియా తలుపు తడతాడని అనుకున్నారంతా. కానీ, సెలెక్టర్లు యువకులకే ప్రాధాన్యమివ్వడంతో నిరాశకు గురయ్యాడు. విధ్వంసక ఆటగాడైన ధావన్ 34 టెస్టుల్లో 7 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలతో 2,315 రన్స్ కొట్టాడు. 167 వన్డేల్లో 6,793 పరుగులు సాధించాడు. అందులో 17 శతకాలు, 39 అర్ధ శతకాలు ఉన్నాయి. టీ20ల్లో గబ్బర్ 1,759 రన్స్ చేశాడు.

## వరుణ్ ధావన్‌తో జాన్వీ కపూర్ ఫోటోషూట్..



### ఇంటర్నెట్‌లో అభిమానుల గగ్గోలు

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ఫోటోషూట్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ జంట తాజాగా చేసిన ఫోటోషూట్‌పై కొందరు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేయగా.. అభిమానులు మాత్రం ఆ ఇద్దర్నీ ఆశీర్వదిస్తున్నారు. జాన్వీ, వరుణ్ నటించిన బవాల్ సినిమా శుక్రవారం రిలీజ్ కానున్నది. ఆ లవ్ స్టోరీ రిలీజ్ కావడానికి ముందే.. ఆ ఇద్దరూ ఓ ఫోటో షూట్ చేశారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భాగంగా చేపట్టిన ఆ ఫోటోషూట్ ఇప్పుడు ఆ ఇద్దరు స్టార్స్‌ను ఇరకాటంలో పడేసింది.
ఆ ఫోటోషూట్‌కు చెందిన ఫోటోలను జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. చాలా ఇంటిమేట్‌గా ఉన్న ఆ ఫోటోలు కొందరు ఫిల్మ్ లవర్స్‌ను ఇబ్బందిపెట్టాయి. వరుణ్ ధావన్ తొడపై కూర్చున్నట్లుగా ఓ ఫోటో.. ఇక అతన్ని హగ్ చేస్తున్న మరో ఫోటోను జాన్వీ పోస్టు చేసింది. బ్లాక్ డ్రెస్సులో జాన్వీ.. వైట్ అండ్ లెదర్ జాకెట్‌లో వరుణ్ ఉన్న ఆ ఫోటోలపై నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆ వరుస ఫోటోలపై కొందరు ఎమోజీలతో పంచ్లు కూడా విసురుతున్నారు.
నిజానికి జాన్వీ పోస్టు చేసిన ఫోటోలపై చాలా వరకు అభిమానులు ఆగ్రహంగానే ఉన్నారు. జాన్వీ ఆంటీ మహేప్ కపూర్ తన కామెంట్ సెక్షన్‌లో హార్ట్ ఐ ఎమోజీని పోస్టు చేసింది. దానికి లవ్ అని కూడా రాసిందామె. ఇక కొందరైతే ఇలాంటి ఫోటోషూట్ అవసరమా అని ప్రశ్నించారు. ఇలాంటివి మాకు నచ్చవు అని కొందరన్నారు. వరుణ్ ధావన్ లక్స్ కోజీ దుస్తుల్ని ప్రమోట్ చేస్తున్నట్లు ఉందని కొందరన్నారు. వరుణ్ ధావన్ భార్య నటాషా దలాల్ మీ లొకేషన్ ఎక్కడో తెలుసుకోవాలని అనుకుంటున్నట్లు కొందరు కామెంట్ చేశారు. పెళ్లి చేసుకున్న తర్వాత ఇలాంటి ఫోటోషూట్ ఏంటని వరుణ్ ను కొందరు ప్రశ్నించారు. ఇక కొందరు అభిమానులు మాత్రం ఆ జంటను డిఫెండ్ చేశారు.

మనం సినిమా
manamcinema

## స్పెషల్ అట్రాక్షన్‌గా ప్రాజెక్ట్ కే రైడర్స్

ఓ గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న పాన్ ఇండియా చిత్రం ప్రాజెక్ట్ కే . సైన్స్ ఫిక్షన్ జోనర్లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తు న్నాడు. శాన్ డియాగోలో ఏర్పాటు చేసిన ఈవెంట్లో ఈ మూవీ నుంచి ప్రభాస్ లుక్ విడుదల చేయగా.. సూపర్ హీరో అవతార్లో అదరగొట్టేస్తున్నాడు ప్రభాస్. శాన్ డియాగో కామిక్ కాన్ ఈవెంట్లో టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నారు. స్రినిమాలో హాలీవుడ్ మేకర్స్ ప్రాజెక్ట్ ఓ నుంచి ఇప్పటికే విడుదల చేసిన దీపికా పదుకొనే, ప్రభాస్ పోస్టర్లు హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉండ బోతున్నట్టు చెబుతున్నాయి. ఈ మూవీలో దీపికా పదుకొనే , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




మేకర్స్ గతంలోనే ప్రాజెక్ట్ కే రైడర్స్ (యూనిఫారమ్డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియోను లాంఛ్ చేసిన విషయం తెలిసిందే.

## బ్లాక్ కలర్ చీరలో నీతా అంబానీ



నీతా అంబానీ తన స్టయిలిష్ లుక్స్‌తో అట్రాక్ట్ చేస్తోంది. న్యూయార్క్లో జరిగిన మెట్ మ్యూజియం ఈవెంట్కు ఆమె బ్లాక్ కలర్ సారీలో వచ్చింది. చాలా ఎలిగెంట్ లుక్లో నీతా కూల్గా కనిపించింది. సాంప్రదాయక చీరలో ఆమె తన హుందాతనాన్ని ప్రదర్శించింది. ఫ్యాషన్ ప్రేమికులకు నీతా తన లుక్తో కొత్త జలక్ ఇచ్చింది. బ్యూటీఫుల్గా ఉన్న బ్లాక్ సారీని అబూ జానీ సందీప్ ఖోస్లా డిజైన్ చేశారు. బ్లాక్ జార్జెటీ చీరలో నీతా మెరిసిన తీరు హైలెట్. చాలా విన్రమంగా ఆ చీరలో ఆమె గ్లామరస్‌గా కనిపించారు. బ్లాక్ చీరకు సిల్క్ బోర్డర్ డిజైన్ ఇచ్చారు. ఎంబ్రాయిడరీ వర్క్ కూడా చాలా డెలికేట్గా ఉంది. ధగధగలాడుతున్న గోల్ జర్దోజి నెమళ్లు ఆ బోర్డర్లో ప్రింట్ చేశారు. ఇక ఆ సారీ మీదకు నీతా అంబానీ ప్యూర్ బ్లాక్ బ్లౌజ్ వేసుకుంది. పెద్దగా మేకప్ లేకుండానే నీతా తన నీట్ లుక్‌ను ప్రజెంట్ చేశారు. ఆమె పెట్టుకున్న చెవి రింగులు కూడా మరో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇచ్చేశాయి. న్యూయార్క్ మెట్రోపాలిటన్ మ్యూజియంలో జరిగిన ట్రీ అండ్ సర్పెంట్.. ఎర్లీ బుద్దిస్ట్ ఆర్ట్ ఇన్ ఇంఇయా 200 బీసీ-400 సీఈ అన్న ప్రోగ్రామ్కు ఆమె హాజరైంది. నిజానికి సందర్భం ఏదైనా.. నీతా తన గ్రాండ్ డ్రెస్సింగ్‌తో అదర గొడుతుంది. ఆమె ఫ్యాషన్ స్టయిల్‌కు ప్రత్యేక అభిమానులు కూడా ఉన్నారు. ఇటీవల భర్త ముఖేశ్ అంబానీతో కలిసి వైట్‌హౌజ్‌లో జరిగిన స్టేట్ డిన్నర్‌కు హాజరైంది. ఇక ఆ మెగా గ్యాద రింగ్ కోసం నీత ఐవరీ, గోల్ కలిసిన బెనారస్ చీరను కట్టుకు న్నది. ఆ లుక్లో నీతా చాలా అద్భుతంగా దర్శనమిచ్చింది. ఫంక్షన్ ఏదైనా నీతా తన సహజమైన అందాలతో ఆకట్టుకుంటుంది.

## మానవజాతికే అవమానం..

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగి ంచిన వీడియో ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ మహిళల్ని నగ్నంగా పరేడ్ చేయించిన వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కుకీ తెగను చెందిన మహిళలను మైతేయి తెగకు చెందిన వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ దారు ణ ఘటనపై స్పందిస్తూ.. సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అక్షయ్‌కుమార్..

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయి త్యానికి సంబంధించిన వీడియో చూసి అవాక్కయ్యా. ఇంకెప్పుడూ ఇలాంటి భయంకరమైన పని చేయాలనే ఆలోచన రానీయకుండా ఉండేలా.. దోషులకు కఠిన శిక్ష పడుతుందనిఆశిస్తున్నానని అక్షయ్ ట్వీట్ చేశాడు.



### రకుల్ ప్రీత్ సింగ్..

మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై జరిగిన అఘాయి త్యానికి సంబంధించిన వీడియో కలవరపెడుతోంది.. ఇది మానవజాతికే అవమానం. ఇంకెవరూ అలా ఆలోచించే ధైర్యం చేయకుండా దోషులకు కఠిన శిక్ష పడాలని ఆశిస్తూ.. ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా..అని ట్వీట్ చేసింది రకుల్.

### డైరెక్టర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి..

మోప్లా, డైరెక్ట్ యాక్షన్ డే, నోఖాలి, బంగ్లాదేశ్, పంజాబ్, కాశ్మీర్, బెంగాల్, కేరళ, అస్సాం, బస్తర్, ఇప్పుడు మణి పూర్.. ప్రతీసారీ మన అమాయక తల్లు లు, సోదరీమణులు అమానవీయ, అనా గరిక చర్యలకు అంతిమ బాధితులుగా మారుతు న్నారు. ఓ భారతీయ పౌరుడిగా ప్రతీసారీ నా హృదయం బద్దలైపోతుంది. నేను సిగ్గుపడుతున్నా. నా నిస్సహాయ తకు అపరాధభావంతో కృంగిపోతున్నా. ఓ మణిపూ ర్.. నేను ప్రయత్నించాను.. ప్రయత్నించాను.. కానీ విఫలమయ్యాను. నేనిప్పుడు చేయగలిగేది నా సినిమాల ద్వారా వారి విషాద కథలను చెప్పడం. కానీ చాలా ఆలస్యం అయింది. మేము ప్రమాద కరమైన మీడియా బాధితులం అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.